ఏప్రిల్ - 2017

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక మాస పత్రిక


ప్రధాన సంపాదకులు :

**రెవ.డా॥ కె. జోసఫ్**

సర్క్యులేషన్ :

**సామ్రాట్ కొడవటికంటి**

చందా వివరాలు :

సంవత్సర చందా రూ. 200/-

పోషక చందా రూ. 1500/-

జీవితచందా రూ. 5000/-



చిరునామా :

ఎడిటర్, పరిశుద్ధత

పోస్ట్‌బాక్స్ నెం. 28, క్లౌపేట, 6వలైను

ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా

ఫోన్: 08592-231281

సెల్ : 9704255416



బ్యాంక్ అకౌంట్ వివరాలు :

A/c Name: **K. Joseph**

A/c No.: **10957380353**

Bank: SBI Main Branch, Ongole

IFSC Code : SBIN0000890


## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | ఎడిటర్ | 02 |
| బర్నబా | కొడవటికంటి | 03 |
| యేసు మృత్యుంజయుడే | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 05 |
| రక్షకుడైన యేసుని గుర్తించని ప్రజలు | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 07 |
| మగ్దలేనే మరియ | శ్రీమతి రేచల్ జోసఫ్ | 09 |
| గెత్సేమనే తోట | బ్రదర్ కె. సామ్రాట్ | 10 |
| యేసుక్రీస్తు మరణము ద్వారా క్రొత్త నిబంధన | రెవ.డా॥ కె. విక్రాంత్‌గారు | 12 |
| శ్రమల కాలము | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 14 |
| యాకోబు మామయ్య కథలు | రెవ.డా॥కె.జోసఫ్‌గారు | 16 |
| శిఖాకొల్లి పార్వతి చంద్రశేఖర్ సాక్ష్యము | | 18 |
| లోకంతీరు | ఇమ్మానియేలు రాజేంద్ర | 20 |
| అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ | శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు | 23 |



INDIA EVANGELISTIC & RELIEF FELLOWSHIP

EVANGELISM
- Church Planting
- Evangelistic Crusades
- Pastor's Seminars
- Youth Ministry
- T.V.Ministry
- Magazine Ministry
- Audio Ministry
- Jail & Prison Ministry
- IERF International Ministry
- Hanna Women Ministries

RELIEF
- Orphanage
- Child Development Centers
- Education (U.C.L.I. Schools)
- Widows & Lepers Care
- Medical Assistance
- Help in Natural Calamity
- Flood Relief
- Mobile Medical Ministry
- Children Care Ministry

# సంపాదకీయం.....



ప్రియ పరిశుద్ధత పాఠకులకు గుడ్‌ఫ్రైడే మరియు ఈస్టరు శుభాభివందనములు.

ప్రభువైన యేసుక్రీస్తు మన పాపముల కొరకు చనిపోయి తిరిగి లేచి ఇప్పటికి **2000** సంవత్సరాలు దాటింది. అప్పటి నుండి మానవాళి ఆ సంఘటనను జ్ఞాపకం చేసుకుంటూ ఈస్టరు పండుగ సంబరాలు జరుపు కుంటున్నారు. అది చాలా ఆనందించదగ్గ విషయమైనప్పటికీ, క్రీస్తు మన కోసం చనిపోయిన ఉద్దేశాన్ని విస్మరించి ఈస్టరు పండుగరోజు విందులు, వినోదాలతో తాగి తందనాలు ఆడటం సర్వత్రా పరిపాటి అయింది. ఇది చాలా విచారించ దగ్గ విషయం. ఎందుకంటే, యేసు చనిపోయి తిరిగి లేచింది, పాపభూయిష్టమైన ఈ లోకం నుండి మనకు పరలోకరాజ్యము ప్రాప్తింప జేయటానికి. అయితే అందుకు మనం అర్హత కలిగి ఉన్నామా లేదా అని మనల్ని మనం పరీక్షించుకోవాలి. పాపులమైన నా కొరకు, నీ కొరకు ఆయన తన ప్రాణాన్ని బలిగా అర్పించినందుకు కృతజ్ఞతగా మన ఆయన కొరకు ఏమి చేస్తున్నామో ఒక్కసారి ఆలోచించుకోవాలి. క్రీస్తుని ఎరుగని వారికి ఆయన యొక్క ప్రేమను, ఆయన చేసిన త్యాగాన్ని చాటి చెప్పడం మనందరి బాధ్యత. ఈ బాధ్యతను సక్రమంగా నెరవేర్చడమే మనం ఆయన పట్ల చూపించే కృతజ్ఞత. ఈ ఈస్టరు శుభపర్వదినాన దేవుని కృప మీ అందరికి తోడైయుండును గాక!

గత కొంత కాలంగా పత్రిక చందా విషయమై అనేకమైన విజ్ఞప్తులు చేస్తూ వున్నాము. అయినా ఎవరూ స్పందించటం లేదు. దయచేసి చందా కట్టని వాళ్ళు, మీ సంవత్సర చందా కట్టి పత్రిక అభివృద్ధికి తోడ్పడవలసినగా కోరుచున్నాను. మీరు నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేయదలచి నట్లయితే మా అకౌంట్ నంబర్‌కి ట్రాన్స్‌ఫర్ చెయ్యండి. **K. Joseph, A/c No. 10957380353, SBI Main Branch, Ongole, IFSC Code SBIN0000890.** మీరు ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే దయచేసి మాకు **9440217726** నంబర్‌కి ఫోన్ చేసి చెప్పండి లేదా మీ పేరు, పత్రిక అడ్రస్ లేబుల్ మీద మీ సీరియల్ నంబర్, ట్రాన్స్‌ఫర్ చేసిన మొత్తం SMS చెయ్యండి. చందాదారుల వివరాలను పత్రికా ముఖంగా ప్రచురిస్తున్నాము. ఒకవేళ మీరు చందా కట్టినప్పటికీ మీ పేరు చందాదారుల లిస్టులో లేనట్లయితే వెంటనే మాకు తెలియజేయండి. బైబిల్ క్విజ్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని బైబిల్‌జ్ఞానం సంపాదించుకోవాలని కోరుతున్నాను. దేవుడు మిమ్మును సదాకాలము దీవించును గాక! ఆమెన్!

–ఎడిటర్

**K. Joseph, SBI Main Branch, Ongole**
**A/c No. 10957380353**

సీరియల్

# బర్నబా

**(అపొస్తలుడు రెండవభాగం)**

11

**- కొడవటికంటి**

మీరు దేవుళ్ళు మొర్రో అంటే సంతోషించాల్సింది పోయి దుస్తులు చించుకొని బలి అర్పణ ఆపు చేసిన వీరిద్దరి మీద బాగా కోపం వచ్చింది ఏ విధంగానైనా బలి కార్య క్రమం జరిగితే, మిగిలిన విషయాలు తను చూసుకొనే వాడు. ద్యుపతిలాగా ఉన్న ఆజానుబాహుడైన, అందంగా ఉన్న వ్యక్తి కొంచెం శాంతంగా కనిపించినా, హెర్మే మాత్రం కొరకురాని కొయ్యలాగా కనిపించాడు.

ఇప్పుడు హెర్మే నజరేయుడైన యేసుని గురించి మాట్లాడుతుంటే జనం నిశ్శబ్దంగా వింటున్నారు. ఏమో! ఇంకొంచెంసేపటికైనా హెర్మే తన మనసు మార్చుకొని బలి అర్పణకి వీలు కలిగిస్తాడేమోనని చూశాడు.

“యేసు నామమున తప్ప మరి ఏ నామమున రక్షణ పొందలేము” అని అరుస్తున్న హెర్మే నామము పౌలు అని, ఈ పట్టణములో ధనవంతురాలై, పేరుప్రతిష్ఠలు కలిగిన లోయి అమ్మగారికి చాలా ఆప్తుడని తెలిసికొనినపుడు మాత్రం తన ఆశలు అడుగంటిపోయాయి. ఆ బలి ఎడ్లను అక్కడ నుండి వెనుకకు తీసికొని వెళ్ళమని చెప్పి తను దేవాలయమునకు తిరిగి వెళ్ళేటప్పుడు పౌలు మీద అమితమైన ద్వేషం తన హృదయమంతా అల్లుకొని పోయింది.

లుస్త్రలో జరిగిన జరుగుతున్న అద్భుత క్రియలు, స్వస్థత క్రియలు ఈకొనియలోను, పిసిదిని అంతియొకయలోని యూదులు విని లుస్త్ర వచ్చి జనసమూహములను కూర్చు కొని పౌలు ఒంటరిగా వాక్యము చెప్తున్నప్పుడు అతని మీద రాళ్ళురువ్వటం మొదలుపెట్టారు. హఠాత్తుగా జరిగిన ఈ సంఘటనకు పౌలు మొదట గాబరాపడినా తర్వాత మోకరించి ప్రార్థించటం మొదలుపెట్టాడు. ప్రభువు దమస్కు మార్గములో నేను ఈ ప్రజల వలనను, అన్యజనుల వలనను హాని కలుగకుండా నిన్ను కాపాడెదను అనలేదా? అని ఆలోచిస్తున్నా మెదడు పనిచేయటం మానేసింది. తర్వాత ఏమైందో తనకు తెలియదు. తన శరీరమంతా తేలికగా అయిపోతుంది. దూదికంటే, గాలికంటే తేలికగా తను పైకెత్తబడుతున్నాడు. ఒకటో ఆకాశం రెండో ఆకాశం దాటి మూడో ఆకాశంలోని ప్రవేశం. ఎక్కడ నుండో సంగీతం వినిపిస్తుంది. మాటలు, అవి మానవులు పలుక లేనివి. ఎంతో సంతోషం, చెప్పనశక్యము కాని మహిమా యుక్తమైన సంతోషం. కాని ఇంతలో మరలా క్రిందికి భూమి మీదకి ప్రయాణం. అంతా నిశ్శబ్దం.

కళ్ళు తెరిచి చూస్తే, చుట్టూ తనను చూస్తూ ఏడుస్తున్న శిష్యులు తన ముఖం మీద, తలంతా అల్లుకుపోయిన నెత్తురు తుడుస్తున్నారు. ఇంత నెత్తురు పోయినా తనలో శక్తి ఏ మాత్రం తగ్గినట్లు అనిపించలేదు. లేచి కూర్చున్నాడు. మరలా నిల్చుని లోయి ఇంటి వైపు నడవటం ప్రారంభిం చాడు. వెనుకనే బర్నబా అనుసరించాడు. పౌలు బట్టలు నెత్తురుతో తడిసి ఒంటికి అతుక్కొని పోయాయి.

నడుస్తుంటే దారిలో జనం వారి వారి ఇళ్ళ ముందు నిలబడి పౌలుని వింతగా చూస్తున్నారు. కొద్ది నిమిషాల క్రితమే ఈయన చనిపోయినట్లుగా అనుకున్నారు. ఇంటి వద్దకు రాగానే లోయి, యునికే ఏడుస్తూ, సంతోషంగా పౌలును ఇంట్లోకి తీసుకెళ్ళి బట్టలు మార్చి, నూనెతో గాయాలు కడిగారు. అయితే పౌలు ముఖంలో ఆలోచనలు మారిపోయాయి. తను మూడవ ఆకాశమునకు శరీరంతో వెళ్ళాడా? లేదా?

“మంటపం దగ్గర పెద్ద గోల వినబడగానే నేను అక్కడకు పరుగెత్తాను” అని మొదలుపెట్టాడు తిమోతి. “అప్పటికే కొన్ని వందల రాళ్ళు పౌలుగారి శరీరం మీద ఉన్నాయి. రాళ్ళ మధ్య ఆయన చలనం లేకుండా పడివున్నాడు. ప్రధాన పూజారి ముందుగా నడిచి పౌలుగారి చేయిపట్టుకొని నాడి

పరీక్షించి పెదవి విరిచాడు. ఈకొనియ నుండి వచ్చిన యూదుల అధికారి కూడా పౌలుగారి నాడి పట్టుకొని చూచి మరణించాడని, పట్టణపు వెలుపలికి ఈడ్చమన్నాడు" అని మధ్య మధ్యలో బొంగురుపోయిన గొంతుతో. పౌలుకు తెలుసు తను మరణించినప్పుడు తను ఏమి చూశాడో, ఎక్కడికి వెళ్ళాడో.

బర్నబా పౌలు ప్రక్కన కూర్చుని ప్రేమతో వీపు మీద చెయ్యి వేశాడు. ఆ చెయ్యి రక్తానికి అతుక్కుపోయింది. బర్నబా కళ్ళ వెంట నీళ్ళు ధారగా కారాయి. ఒక గంటసేపు పరిచర్య చేసిన తరువాత పౌలు మామూలుగా మారి పోయాడు. ఉదయం ఇంకా తెల్లవారక ముందే అపొస్తలులు దర్బేకు బయలుదేరారు. దక్షిణం వైపంతా పల్లపు ప్రయాణం. నడిచేకొద్దీ కొండలన్నీ దూరమైపోతున్నట్లుగా సమతల భూమి మీదకు దిగి వస్తున్నట్లుగా అనిపిస్తుంది. ఎడమ ప్రక్కన ఉన్న కొండ మాత్రం చాలా పెద్దది. దాదాపు నాలుగువేల అడుగులుంటుంది.

దర్బే పట్టణంలో పౌలుకు బర్నబాకు ఘన స్వాగతం లభించింది. అక్కడ అప్పటికే శిష్యులైన వారు పౌలు గాయాలు చూచి ఎంతో దుఃఖించారు. దాదాపు నెల రోజులు దర్బేలో గొప్ప సేవ జరిగించాడు. అనేకులు ప్రభువు శిష్యులయ్యారు.

చివరగా వారు తార్సు పట్టణము చేరారు. అప్పటికి పౌలు తన భార్యని చూచి కొన్ని నెలలు గడచిపోయాయి. తార్సు పట్టణము ఆసియా మైనరులో బహు ప్రసిద్ధి గాంచినది. అందువలన అధిక వ్యాపారం, అధిక విద్యా సదుపాయాలు కలిగియుండుట వలన మంచి ప్రయాణ సదుపాయాలు అన్ని దిక్కుల నుండి ఉండేవి.

ప్రయాణ సదుపాయాలలో చాలా రకముల రథములు, బండ్లు ఉండేవి. వాటన్నిటిలో మొదటి రకము కార్రుకా. దీని ఖరీదు లక్ష రూపాయల వరకు వుంటుంది. చక్కగా అలంకరించబడి, మెత్తని దిండ్లు, పరుపులు కలిగి సామాన్యులకు అందుబాటులో ఉండదు. రెండవ రకము కార్పంటమ్. రెండు గుఱ్ఱాలతో, పరదాలతో ముఖ్యంగా స్త్రీల కొరకు తయారు చేయబడినది. మూడవ రకము సిసియము. పెద్దల బండి. ఆరు గుఱ్ఱాలతో సామాన్యుని కొరకు దూరప్రయాణముల కొరకు తయారు చేయబడినది.

"తార్సు చాలా మారిపోయింది. రోమా పట్టణంతో పాటు తార్సు కూడా తనవంతు ఆధిక్యత సంపాదించుకుంది సంపాదనతో పాటు సంస్కృతి కూడా మూడు సంవత్సరాల క్రితం తను చూచిన తార్సుకి ఇప్పటికి ఇంత మార్పు, ఇంత వేగంగా అభివృద్ధి చెందిన తార్సు ఇంక కొద్ది సంవత్స రములలో రోమా పట్టణాన్ని అలెగ్జాంద్రియాని కూడా అభివృద్ధిలో అధిగమిస్తుంది కదూ" అన్నాడు బర్నబా.

"ఈ అభివృద్ధి మానవుల అభివృద్ధికా, అధోపతనానికా? అన్నాడు పౌలు.

"అభివృద్ధి అధోపతనానికా?" అన్నాడు బర్నబా.

పౌలు ముఖం దుఃఖంగా కనిపించింది.

"అదేంటి అలా వున్నావు?" అడిగాడు బర్నబా.

"ఈ పరుగెడుతున్న ప్రపంచంతో పరుగెత్తాలని మీరా ఎంత అవస్థ పడుతుందో చూచారా? ఆమె పరుగులో ఆమె ఆరోగ్యం ఎంత హీనపడిందో చూడు. దేవుడు ఆమెకిచ్చిన అందం, అందులోని నిర్మలత్వం అంతా ఈ తార్సు పట్టణం తినేసింది. స్వతహాగా ఆమె ఆస్తిపరురాలు. ఇక్కడ ఆమెకి నా వలన సంప్రాప్తమైన ఆస్తిని, ఆస్తిపరుల పందెంలో పెరగాలని తన ఆరోగ్యం పాడు చేసుకుంటు న్నది" అన్నాడు పౌలు. **(సశేషం)**


**మీరు బ్యాంక్ అకౌంట్ ద్వారా చందా పంపవలసిన బ్యాంక్ అకౌంట్ వివరాలు**

| | |
|---|---|
| **Name** | **: K. Joseph** |
| **A/c Number** | **: 10957380353** |
| **Bank** | **: State Bank of India Main Branch, Ongole** |
| **IFSC Code** | **: SBIN0000890** |

మీ చందాను నెట్‌బ్యాంకింగ్ ద్వారానే పంపాలి. చందా పంపిన తర్వాత 9440217726 కి ఫోన్ చేసి చెప్పాలి లేదా మీరు కట్టిన మొత్తము, ట్రాన్సాక్షన్ నంబరు మెసేజ్ చెయ్యాలి.



రెవ.డా॥ కె.జోసఫ్

# యేసు మృత్యుంజయుడే

**(మానవాళి పాపములకు మూల్యము చెల్లించిన రోజు)**

## The day of Redemption

యోనా మూడు రాత్రింబగళ్ళు తిమింగలం కడుపులో ఎలాగుండెనో ఆలాగు మనుష్య కుమారుడు (యేసు) మూడు రాత్రింబగళ్ళు భూగర్భములో ఉండును (మత్తయి 12:40).

యేసు శుక్రవారము సాయంత్రం చనిపోయి ఆదివారం ఉదయాన్నే లేచాడు. (ఈ విధంగా మనం పండుగ చేసుకుంటున్నాము) శుక్రవారం రాత్రి, శనివారం పగలు, రాత్రి అంటే రెండు రాత్రులు ఒక పగలు. మరి యేసు చెప్పినట్లు మూడు రాత్రుళ్ళు, మూడు పగళ్ళు భూగర్భములో ఎక్కడున్నాడు? (మత్తయి 12:40) అని బల్లగుద్ది మైకు విరిచి హా...హా...హా.. అని ఒక విలన్ నవ్వు నవ్వి ఎగతాళి చేస్తూ వాదిస్తారు. నిజమే మరి యేసుప్రభువు శుక్రవారం చనిపోయి, మనము ఇప్పుడు అవలంబిస్తున్న సమయం ప్రకారం ఆదివారం ఉదయాన్నే లేచినట్లయితే వాళ్ళ వాదన కరక్టే. వాళ్ళు బల్లనూ గుద్దవచ్చును... మైకునూ విరగ గొట్టనూ వచ్చును. విలన్స్‌లాగా మారుమ్రోగేట ట్లుగా హా... హా... హా... అని వికట ట్టహాసం చేయనూవచ్చు. అది విన్న క్రీస్తు విరోధులు ఆహా భలేపాయింట్ యేసుక్రీస్తు అబద్ధికుడని ఋజువు చేశామని రొమ్ము విరుచుకొని చెప్పనూ వచ్చును. అప్పుడు క్రైస్తవులందరూ తల దించుకోవల్సిందే.



కానీ, వారు ఊహించిన విధంగా యేసుక్రీస్తు శుక్రవారం చనిపోలేదు. మనం పాటించే క్యాలెండర్ ప్రకారం ఆయన శుక్రవారంనాడు చనిపోయాడని దానికి గుడ్‌ఫ్రైడే అని బిరుదు ఇచ్చి దానికి ముందు 40 రోజులు లెంట్‌డేస్ అని పేరు పెట్టి పండుగ జరుపుకుంటున్నారు గదా. గుడ్‌ఫ్రైడే నాడు గవర్నమెంట్ వారు కూడా పబ్లిక్ హాలిడేగా డిక్లేర్ చేశారు గదా. మరి ఏమిటయ్యా నీ వాగుడు శుక్రవారం చనిపోలేదంటావు 'దిమాక్ కాని కరాబయ్యిందేంటి' అంటారు. అప్పుడు వారికి మనం చెప్పే సమాధానం ఏమిటంటే యేసుప్రభువు శుక్రవారం నాడు చనిపోయాడని బైబిల్లో ఎక్కడా వ్రాయబడలేదు. మనుష్యులు ఆలాగు పండుగ జరుపుకుంటే అది వారి తప్పు కాని బైబిలు తప్పు కాదు. బైబిల్లో ఉన్న ఒకే మాటను అనగా యేసుప్రభువు చనిపోయినప్పుడు బైబిల్లో ఈ విధంగా వ్రాయబడింది. **<u>"ఆ దినము సిద్ధపరచు దినము. విశ్రాంతి దినము ఆరంభం కావచ్చెను"</u>** లూకా 23:54. విశ్రాంతి దినము ఆరంభం కావచ్చెననే మాట మీద విశ్రాంతిదినం శనివారం కదా మొదలయ్యిందంటే అంతకు ముందు రోజు శుక్రవారమే కదా! ఎందుకంటే యూదులకు సాయంకాలంతో రోజు మొదలవుతుంది. కనుకనే విశ్రాంతిదినం ఆరంభం కావచ్చెనని వ్రాశారు. యేసుక్రీస్తు చనిపోయి లేచిన 300 సం॥ల తరువాత ఈ పండుగలు చేయటం మొదలయ్యింది. విశ్రాంతి దినమునకు ముందురోజు శుక్రవారం కాబట్టి అప్పటికి క్రైస్తవులు శుక్రవారం పండుగ జరుపుతూ వచ్చారు. దానిని ఎవరూ ఖండించనూ లేదు. శుక్రవారం ఒకరోజు, శనివారం ఒకరోజు, ఆదివారం ఒకరోజు మొత్తం మూడు రోజులు అని సర్దుకు పోయారు. అయితే మూడు రాత్రులు మూడు పగళ్ళు లేవని అర్థం చేసుకోలేదు. ఇక్కడ కీలకమైన పాయింట్ విశ్రాంతి దినము. అంటే ఇశ్రాయేలీయులకు పబ్లిక్ హాలిడే. అయితే ఇశ్రాయేలీయులకు ఏడవరోజు వచ్చే రెగ్యులర్ సబ్బాతు మాత్రమే కాక వారికి చాలా విశ్రాంతి దినములున్నవి. మహా విశ్రాంతి దినములు కూడా ఉన్నవి (లేవి. 23:32). ఏడవ నెల పదవ దినము అనగా ఆ నెల తొమ్మిదవ నాటి సాయంకాలం మొదలుకొని మరిసటి సాయంకాలం వరకు విశ్రాంతి దినము. ఇవి కాక

ఎనిమిదవ రోజు, పదిహేనవ రోజు పరిశుద్ధ సంఘముగా కూడవలెను. అంతమాత్రమే కాక నియామక దినములను కూడా విశ్రాంతి దినములుగా పరిగణించేవారు. ఈ విశ్రాంతి దినమును సిద్ధపరచు దిన ముగా పిలిచారు. కనుక ఏ విశ్రాంతి దినముకైనా ముందు రోజు సిద్ధపచుదినమే. ఉదాహరణకు గురువారం విశ్రాంతి దినం అనుకోండి అప్పుడు బుధవారం సిద్ధపరచుదినము.

యూదులకు పస్కా పండుగ దినములో క్రమముగా వచ్చే శనివారము విశ్రాంతి దినమే కాక వేరే విశ్రాంతి దినములు కూడా వస్తుంటాయి. అప్పుడు కూడా శుక్రవారము **"మహా విశ్రాంతిదినము"** వాళ్ళ క్యాలెండర్ ప్రకారము వచ్చింది. అందువలన బుధవారం సిద్ధపరచుదినము.

**1. కాబట్టి యేసుక్రీస్తు బుధవారం చనిపోయాడు. బుధవారం సాయంత్రం నుండి గురువారం సాయంత్రం వరకు ఒక రాత్రి, ఒక పగలు.**

**2. గరువారం సాయంత్రం నుండి శుక్రవారం సాయంత్రం వరకు ఒక రాత్రి, ఒక పగలు.**


**3. శుక్రవారం సాయంత్రం నుండి శనివారం సాయంత్రము వరకు ఒక రాత్రి, ఒక పగలు. కనుక మొత్తం మూడు రాత్రులు, మూడు పగళ్ళు.**

**ఆకాశము, భూమి గతించునుగాని నా మాటలు గతించవు (లూకా 21:33) అని యేసు చెప్పిన మాటలు సత్యము.**

**"ఆయనే సత్యము, జీవము, మార్గము"** ఆయన పాపములేని వాడు, మాట తప్పని వాడు. మనమే మాట తప్పే వాళ్ళము. ప్రపంచమంతా కోడై కూసినట్లుగా యేసు ప్రభువు శుక్రవారం చనిపోయాడని పండుగ చేసుకుంటే అది యేసు తప్పా? అది మన తప్పే. ఉదాహరణకు నిన్నా మొన్నటి వరకు ప్రపంచమంతా భూమి బల్లపరుపుగా నీళ్ళ మీద తేలాడుతుంది అని కోడైకూసింది, కాకై అరిచింది (లోకులు పలు కాకులు). అంతమాత్రం చేత గుండ్రంగా ఉన్న భూమి పలకగా మారిపోయిందా? కొన్ని సంవత్సరాలకు ముందే భూమి శూన్యంలో వ్రేలాడదీయబడి వుందని బైబిల్లో (యోబు 26:7) వ్రాయబడి వుంది. గుండ్రంగా ఉందని ఇప్పుడు రుజువైంది. అలానే మనమందరము పండుగ జరుపుకున్నంత మాత్రాన ఆ అబద్ధమే నిజమైపోదు. కనుక క్రైస్తవులందరు కూడా ఇటువంటి వాదనకు తావివ్వకూడదు. యేసు పలికిన మాటలే సత్యము కనుక గుడ్‌ఫ్రైడే కొట్టివేసి, ఆ స్థానంలో బుధవారం రోజును యేసు చనిపోయిన దినముగా సెలబ్రేట్ చేసుకోవాలి, అదే సత్యము. గుడ్‌ఫ్రైడే అనకూడదు **"ద డే ఆఫ్ రిడెమ్షన్'** (The Day of Redemption) అనాలి.


యేసుని నమ్మిన వారందరూ కూడా యేసు అబద్ధికుడు కాదని బుధవారమే యేసు చనిపోయిన దినంగా ప్రకటించుకొని ఇటువంటి వ్యర్ధమైన వాదనలు చేసే వారి నోరులు మూయించాలి. మనము తప్పుగా పండుగ ఆచరించడం వలనే కదా ఈ సమస్య మొదలయ్యింది. యేసుక్రీస్తు మీద బురద చల్లే వారికి మనమెందుకు సహకరించాలి. కనుక క్రైస్తవ సమాజమంతా పండుగను **'ద డే ఆఫ్ రిడెమ్షన్'**గా ప్రకటించి బుధవారం జరుపుకుందాం. ఇకపోతే ఈ వ్యర్థవాదనలు చేసేవారు వాదించే విధంగా యేసుప్రభువు ఆదివారం తెల్లవారు జామున లేవలేదు. శనివారం సాయంత్రం అనగా ఆదివారము ప్రవేశించగానే, ఇంగ్లీషులో 'ద యర్లీ అవర్స్ ఆఫ్ ద డే" అంటే ఇప్పుడే మొదలయ్యిందన్న మాట అనగా శనివారం సాయంత్రమే సమాధిని జయించి, మరణాన్ని జయించి, తాను చెప్పిన విధంగా లేచాడన్న మాట. అయితే, కనబడినది మాత్రము ఆదివారము ఉదయమున. ఆ రోజు మనకు చీకటిలో స్త్రీలు సమాధి దగ్గరకు వెళ్ళినప్పుడు యేసు సమాధిలో లేడు. అయితే కొంతమంది శనివారం సాయంత్రమే లేస్తే, ఆదివారం ఉదయం వరకు ఎందుకు కనబడలేదు, ఏం చేస్తున్నాడు అని ప్రశ్నిస్తారు. "ఏం చేస్తే నీకేమిటోయ్" అని మనం అంటే బావుండదు కదా. ఆ విధమైన సమాధానం మనం చెప్పకూడదు. అయ్యా! యేసు ప్రభువు తన్ను వెదికే వాళ్ళకు కనబడతాడయ్యా శనివారం సాయంత్రం లేచిన తరువాత ఆదివారం ఉదయం వరకు ఎవరూ ఆయనను వెదకలేదు. అందుకే ప్రభువు కనబడలేదు. ఆదివారం ఉదయాన్నే వెదికారు, కనబడ్డారు. మూడు రాత్రులు మూడు పగళ్ళు యేసు సమాధిలో ఉన్నాడు.

**వివరణ :** కాబట్టి ఇలా పండుగ దినాలలో యూదులకు మామూలుగా వచ్చే ఏడవ దినము విశ్రాంతి దినమే కాకుండా, మరొక విశ్రాంతి దినము గురువారం వచ్చిందన్న మాట. అప్పుడు బుధవారం సిద్ధపరచుదినము. బుధవారం నాడు యేసుప్రభువు చనిపోయాడు కనుక బుధవారమే మనము **'ద డే ఆఫ్ రిడెమ్షన్'**గా ప్రకటించుకొని సెలబ్రేట్ చేసుకోవాలి. అప్పుడు యేసు చెప్పినట్లుగా యోనావలె తాను మూడు రాత్రులు మూడు పగళ్ళు భూగర్భములో ఉన్నాడు. ఈ జవాబు విన్న తరువాత కూడా ఏదో కొర్రులు గొర్రులు వేస్తుంటారు. అయితే మనం ఇంకేమి మాట్లాడకూడదు. వాళ్ళు ఎంత గొంతు చించుకున్నా.



# రక్షకుడైన యేసుని గుర్తించని ప్రజలు

సుమారు రెండువేల సంవత్సరాల క్రితము దైవ కుమా రుడైన యేసుక్రీస్తు మానవాళి పాప విమోచన కొరకు భూలోకమునకు వచ్చి శాంతి మార్గములను బోధించి అనేక అద్భుతములు చేసి సిలువలో తన పవిత్ర రక్తమును చిందించి మరణించి మూడు రోజులు అనం తరము మరణ మును జయించి తిరిగి లేచిన సంగతి అందరికి విదితమే. ఎన్నో అద్భుతములు చేసినప్పటికీ యేసుని ఇప్పటి వరకు కూడా లోకం సరిగా అర్థం చేసుకోలేక పోతుంది.



ఆయన తన స్వకీయుల యొద్దకు వచ్చెను గాని వారు ఆయనను అంగీకరించలేదు. ఎందుకంటే ఆయన వారి ఉద్దేశ్యముల ప్రకారం వారికి గోచరము కాలేదు (యోహాను 1:11). ఆయన శిష్యులు సైతము ఆయనను సరిగా గుర్తించలేదు.

ఒకసారి వారి పడవ తుపానులో చిక్కుకొనగా ఆయన గాలిని సముద్రమును గద్దించి నిమ్మళింప చేసినప్పుడు సైతము “ఈయన ఎవరో గాలియు, సముద్రము ఈయనకు లోబడుచున్నవి” అన్నారు గాని, ఆయన దైవకుమారుడైన క్రీస్తు అని గుర్తించలేకపోయారు (మార్కు 4:41). అనేక సార్లు ప్రభువు తాను యెరూషలేములో పెద్దలచేతను ప్రధాన యాజకుల చేతను, శాస్త్రులచేతను హింసలు పొంది, చంపబడి మూడవ దినమున లేచుట అగత్యమని శిష్యులకు తెలియజేసినప్పటికీ వారు యేసుని రక్షకునిగా గుర్తించ లేదు. మత్తయి 16:21; 17:22; 20:17,28.

యోహాను 21వ అధ్యాయములో శిష్యులు యేసుని వదలి తిరిగి వారి వృత్తిలోనికి దిగి చేపలు పట్టుటకు వెళ్ళి ఆ పనిలో అపజయము పొంది, విచారములో నిస్పృహలో ఉన్నప్పుడు యేసు వారిని విడువక సూర్యోదయమగు చుండగా వారి దగ్గర నిలిచి, వారిని పిలిచి సహాయ పడి నప్పుడు కూడా ఆయనను సరిగా గుర్తించలేదు.

యేసుని ఎంతగానో ప్రేమించిన మగ్దలేనే మరియ సైతము ఆ ఆదివారం ఉదయమున యేసుని కలిసి నప్పుడు తోటమాలిగా గుర్తించినది కాని యేసుగా గుర్తించలేదు. యేసు ఆమెను పేరుపెట్టి మరియా అని పిలిచినప్పుడు “రబ్బానీ” అని అనగా బోధకుడు అని గుర్తించిందేగాని ఈయన పాపుల రక్షకుడైన క్రీస్తుగా గుర్తించలేదు.

అంతేకాదు నేటి క్రైస్తవులు సైతము యేసుని యేసుగా (రక్షకునిగా) గుర్తించలేకపోతున్నారు. యేసు దేవుడే అని అంటున్నానరు గాని, ఆయన మన రక్షకుడు అని విశ్వసించ లేకపోతున్నారు. ఈనాడు ప్రపంచంలో అనేకులు యేసు ఎటువంటి రోగములనైన స్వస్థపరచగల వైద్యుడుగా గుర్తిస్తున్నారుగాని యేసు శక్తిగల దైవ కుమారుడు, పరలోకమందును, భూమి మీదను సర్వాధి కారముగల దైవమని గుర్తించలేక పోతున్నారు. యేసు దేవుడే కాని, మనకు ఉద్యోగములు ఇవ్వలేని వాడని, ధనము ఇవ్వలేని వాడని, ఘనత ఇవ్వలేని వాడని యేసుని ఎరుగమని బొంకుతున్నారు. దేవుని వాక్యములో ఆయన యందు ధనఘనతలు కలవని ఘోషిస్తున్నది.

బుద్ధి,జ్ఞానముల సర్వసంపదలు ఆయనయందు గుప్తమై యున్నవి (కొలస్సీ. 2:3). ఇది తెలిసి కూడా ఆయనయందు నమ్మిక ఉంచలేకపోతున్నారు. మనలను ధనవంతులుగా చేయుటకే ఆయన దరిద్రుడుగా మారవలసి వచ్చినదని గుర్తెరుగలేకపోతున్నారు. మన దేవుడు మహా రోషముగల దేవుడు. తన బిడ్డలను తలగానే ఉంచుతాడుగాని తక్కువగా ఉంచడని తెలిసి కూడా నమ్మలేకపోతున్నారు. నమ్ముట నీ వలనైతే నమ్ము వానికి సమస్తము సాధ్యమేనని మార్కు 9:23లో చెప్పబడిన మాటలు తెలిసినప్పటికీ నమ్మకుండా ఉన్నాము. యేసు నిమిత్తము, సువార్త నిమిత్తము ఏది త్యాగము చేసినప్పటికీ నూరంతలుగా తిరిగి ఇయ్యబడును అని చెప్పినప్పటికీ దేవునికి ఇచ్చుటయందు నమ్మిక ఉంచలేక పోతున్నారు. మార్కు 10:29,30.


దశమ భాగము దేవునికి సమర్పించితే ఆకాశ వాకిళ్ళు విప్పి పట్టజాలనంత విస్తారముగా దీవెనలను కుమ్మరిస్తానని (మలాకి 3:10). పలికిన మాటలను విశ్వసించలేక పోతున్నారు. ఆకాశము భూమి గతించునుగాని నా మాటలు గతించవని (లూకా 2:33) యేసు చెప్పిన మాటలను విశ్వసించలేకపోతున్నారు. యేసుని రక్షకునిగా దైవకుమారునిగా విశ్వసించిన వారందరికీ వారు కోరుకున్న విధంగా మేలు జరిగింది.

రక్తస్రావముగల స్త్రీ యేసు వస్త్రపు చెంగులో సైతము శక్తిగలదని నమ్మి, వస్త్రపు చెంగును ముట్టి, యేసులో నుండి ప్రభావము లాగుకొని స్వస్థత పొందినది (లూకా 8:43,44) శతాధిపతి యూదుడు కాకపోయినప్పటికీ ప్రభువు యొక్క దైవత్వమును అధికారమును గుర్తెరికి తన దాసునికి స్వస్థత పొందగలిగాడు (లూకా 7:6-8). ఆలాగుననే కుష్ఠరోగి, పక్షవాయువు గలవారు ఇంకా అనేకులు విశ్వసించి మేలులను పొందారు.

కనుక ప్రియ క్రైస్తవ సహోదరులారా! యేసుని మనం ఏ విధంగా గుర్తిస్తున్నామో పరీక్షించుకుందాం. యేసు దేవుడే కాని మనలను సంకటముల నుండి రక్షించలేని వానిగా గుర్తిస్తున్నామా?

నీవు నమ్మిన యెడల దేవుని మహిమను చూచెదవు (యోహాను 11:40) అని చెప్పి చనిపోయిన లాజరుకు ప్రాణమిచ్చిన ప్రభువు, యాయీరు కుమార్తె చనిపోయినదని వర్తమానము వచ్చినప్పుడు భయపడకు నమ్మిక మాత్రము ఉంచుమని (మార్కు 5:36) చెప్పి ఆ బిడ్డను బ్రతికించిన ప్రభువు మనము యేసుని శక్తిని గుర్తెరిగి ఆయనయందు నమ్మిక యుంచినట్లయితే అసాధ్యమైన కార్యములను సహితం సాధ్యపరచగలడు. దేవునికి అసాధ్యములైనవి ఏవీ లేవు. సమస్తము ఆయనకు సాధ్యము. పరలోకమును, భూమి మీదను ఆయనకు సర్వాధికారము ఇయ్యబడి యున్నది.

కనుక యేసునందు విశ్వాసముంచి, యేసుని రక్షకునిగా గుర్తెరిగి మన కార్యములను సాధించుకుందాము. ఆయన ఎంతైనా నమ్మదగినవాడు. ఆమేన్!



పాఠకులకు, చందాదారులకు, ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు

**పునరుత్థాన పండుగ శుభాకాంక్షలు**

- ఎడిటర్ మరియు సిబ్బంది

స్త్రీల విభాగము

# మగ్దలేనే మరియ




శ్రీమతి కె. రేచల్ జోసఫ్,
హన్నా ఉమెన్స్ ప్రెసిడెంట్

బైబిల్లో చాలామంది మరియలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రపంచంలో మరియ అనే పేరుకు చాలా ప్రాచుర్యం ఉంది. ఎందుకంటే ఈ పేరు కలిగిన స్త్రీ యేసు తల్లి కావడమే ఈ పేరుకి అంతటి విలువ. అయితే బైబిలులో క్రొత్త నిబంధన గ్రంథములోనే మనకు ఈ పేరు కనబడుతుంది. పాత నిబంధనలో కనబడదు. మొత్తం మీద క్రొత్త నిబంధనలో ఆరుగురు మరియ కనబడతారు. 1) యేసు తల్లి మరియ 2) మగ్దలేనే మరియ 3) మార్తా, లాజరుల సహోదరి మరియ 4) మత్తయి 27:56 యాకోబు యోసేల తల్లి మరియ 5) అపొ.కార్యలో మార్కు అను మారుపేరు గల యోహాను తల్లియైన మరియ 6) రోమా 16:6లో సంఘము కొరకు బహుగా ప్రయాసపడిన మరియ. 'మరియ' అన్న పేరు బైబిలు గ్రంథములో 52 సార్లు నమోదు చేయబడి ఉంది.

మగ్దలేనే మరియ ఏడు దయ్యములు పట్టి పీడింప బడుచున్న సమయంలో ఈమె యేసు ద్వారా స్వస్థపరచ బడింది. మగ్దలేనే మరియ గురించి నాలుగు సువార్తలలో కూడా యేసుక్రీస్తు మరణము తర్వాతనే అనేకసార్లు తెలియజేయబడినప్పటికీ లూకా సువార్త 8:2లో ఒకసారి ప్రస్తావించబడింది. ఈ సందర్భం గమనించినట్లయితే ఈమె స్వస్థపరచబడిన తర్వాత యేసుతోనే ఉన్నట్లు అర్థం అవుతుంది. "వెంటనే ఆయన దేవుని రాజ్యసువార్తను తెలుపుచు, ప్రకటించుచు, ప్రతి పట్టణములోను ప్రతి గ్రామములోను సంచారము చేయుచుండగా పండ్రెండు మంది శిష్యులును, అపవిత్రాత్మలును వ్యాధులును పోగొట్టబడిన కొందరు స్త్రీలును, అనగా ఏడు దయ్యములు వదలిపోయిన మగ్దలేనే అనబడిన మరియయు, హేరోదు యొక్క గృహనిర్వాహకుడగు కూడా భార్యయగు యోహన్నయు, సూసన్నయు ఆయనతో కూడా ఉండిరి. వీరును ఇతరులనేకులును తమకు కలిగిన ఆస్తితో వారికి ఉపచారము చేయుచు వచ్చిరి" (లూకా 8:1,2).

ఏడు దయ్యములు వదలి వెళ్ళిన తర్వాత ఈమె వెళ్ళి తన జీవితాన్ని సుఖసంతోషాలతో వెళ్ళబుచ్చుకోకుండా, యేసుతో పాటు పట్టణాలు, గ్రామాలు తిరుగుతూ ఆయన ఎక్కడికి వెళ్ళినా ఆయన వెంట వుండి, తన ఆస్తితో ఆయనకు ఉపచారము చేసినట్లుగా గమనించగలము. యేసును సిలువ వేసినప్పుడు ఆమె సిలువ దగ్గర ఉన్నట్లు యోహాను 19:25లో చూడగలం. అంతగా యేసును ప్రేమించింది. యేసు తనకు చేసిన మేలుకై తన జీవితాన్నే యేసుకు అంకితం చెయ్యటం ఆమె కృతజ్ఞతకు తార్కాణం. అలాంటి హృదయము గలవారిని యేసు ఎంతో ప్రేమిస్తాడు. ఆయన మరణము జయించి తిరిగి లేచినప్పుడు మొదటగా కనబడింది మగ్దలేనే మరియకు మాత్రమే. అంతటి ఘనత ఆమె పొందటం దేవుడు ఆమెను ఎంత ప్రేమిస్తున్నాడో అన్నదానికి నిదర్శనం.

కాబట్టి మనం మగ్దలేనే మరియవలె దేవునికి కృతజ్ఞత కలిగి, ఆమెలాగా దేవున్ని ప్రేమిస్తే దేవుడు మనకు కూడా మొదటి ప్రాధాన్యత ఇస్తాడు అని గ్రహించాలి. చాలామంది పరిచర్య చేస్తారు కాని వారి ధనమును దేవునికి ఇవ్వరు. మగ్దలేనే మరియ తన ఆస్తితో దేవునికి పరిచర్య చేసింది. ఎందుకంటే ఆమె ధనము కంటే దేవునినే ఎక్కువగా ప్రేమించింది. దేవుడు మిమ్మును దీవించును గాక!



బ్రదర్ కె.సామ్రాట్

# గెత్సేమనే తోట

ప్రియులారా! కల్వరి కొండకు ఎక్కి, కల్వరి నాధుడిచ్చు కరుణా వాత్సల్యములను పొందుదము రండి.

ఇదిగో! మనము మొదటిగా గెత్సేమనే తోటకు వెళదాం! ఇది ఒలీవచెట్లతో నిండిన ఒక స్థలము. అంతేకాదు, ఒలీవ పండ్ల నుండి నూనె తీయు గానుగ ఇక్కడున్నది. అందుకే 'గెత్సేమనే' అనగా 'గానుగ' అని అర్థమునిచ్చు పేరు దీనికి పెట్టియున్నారు. ఈ తోట యెరూషలేమునకు తూర్పుగా నున్న కిద్రోను వాగుకు కొంచెము అవతల, ఒలీవ కొండకు దిగువన ఉన్నది. యేసుప్రభువుకు ఇది యెంతో ఇష్టమైన చోటు. ఆయన తరచుగా ఇక్కడ ఏకాంతముగా ప్రార్థించెడి వాడు. ఆయన అప్పగింపబడిన రాత్రి ఈ తోటలోనే ఉండెను. ఆ రాత్రి అక్కడ ఆయన లోకపాపభారమంతయు, పాపపు శిక్షంతయు భరించవలసి వచ్చినప్పుడు ఆ వేదనను సహించలేక పాపమెరుగని ప్రభువు, రోతకరమైన మన పాపములను మోయలేక మరింత ఆతురముగా ప్రార్థన చేయగా, ఆయన చెమట నేలను పడుచున్న గొప్ప రక్తబిందువులవలె ఆయెను (లూకా 22:44).

మన ప్రియ ప్రభువైన యేసుక్రీస్తు ఇచ్చట నేలమీద పడి మానవుల రక్షణ కొరకు కన్నీటితో, వేదనతో రక్తము కారునంతగా ప్రార్థించెను. ద్రాక్షపండును నలిపినప్పుడు ద్రాక్షారసము కారునట్లు క్రీస్తు తన రక్తమును ఇక్కడ మన కొరకు కార్చెను. ఆహా! ఇది ఎంత ప్రేమ! ఆ రక్తము ద్వారా ఈ దినము మనకు పాప క్షమాపణ, మోక్షప్రాప్తి ఉంది. హల్లెలూయ!

**గబ్బతా – రాళ్ళు పరచిన స్థలము :** ఆ రాత్రి ఆ తోటలో యూదా ఇస్కరియోతు ముద్దు పెట్టుకొని యేసును అప్పగించెను. తరువాత ఆయన అవమానపరచబడి, కొట్ట బడి, ముళ్ళ కిరీటము నెత్తిన పెట్టబడి, ఊదారంగు వస్త్రము ధరింపచేయబడెను. నిర్దోషియైన ఆ ప్రభువును ఒక దోషిగా, అన్యాయపు తీర్పు తీర్చుటకు 'గబ్బతా' అను స్థలమునకు తీసికొని వచ్చిరి. ఇదే మనం ధ్యానించు కోబోయే రెండవ స్థలము. గబ్బతా అనగా 'రాళ్లు పరచిన స్థలము' అని అర్థము. యోహాను 19:13లో అది మనం చూడగలము. ఇచ్చట ఆయనను బహిరంగంగా అవమానపరచి, అన్యా యపు నిందలు మోపిరి. ఆయన వధకు తేబడిన గొఱ్ఱెపిల్ల వలె నోరు తెరువలేదు. మన కొరకు ఇంత శ్రమను సహిం చిన ఈ క్రీస్తు ప్రేమను మరొకసారి తలంచి ఆయనకు లోబడదామా?

గెత్సేమనేలో ఆయన అంతరంగములో వేదన సహించి, భరించెను. గబ్బతా వద్ద ఆయన బహిరంగమైన అవమాన మును, అన్యాయమును ఓర్పుని భరించెను. నీ, నా పాభారములకు బదులుగా గబ్బతా వద్ద ఆయన బహిరంగ అవమానమును, అన్యాయమును ఓర్చుకొనెను. తరువాత ఒక బరువైన సిలువను ఆయనపై ఉంచి, ఆయనను గొల్గొతా కొండవరకు తరిమిరి. "ఇదిగో! లోక పాపములను మోసికొనుపోవు దేవుని గొఱ్ఱెపిల్ల' అన్నట్లు ఆయన ఆ సిలువను మోసికొని గొల్గొతా చేరెను.

**గొల్గొతా కొండ:** ఇదే మనం ధ్యానించే మూడవ స్థలము. 'గొల్గొతా' అనగా 'కపాల స్థలము' అని అర్థము. యోహాను 19:19లో అది చూచెదము. లాటిన్ భాషలో దీనినే 'కల్వరి' అందురు. దీనినే తెలుగులో కపాల స్థలము అనగా మానవుని పుఱ్ఱెవంటి ఆకారముగల స్థలము అందురు.

ఇది నరహంతకుల శల్యములతో నిండిన ప్రధాన శ్మశాన స్థలము. ఇది చనిపోయిన వారి ఎముకలతో, పుర్రెలతో నిండిన గుట్ట. మొదటి ఆదాము యొక్క పాపమును జ్ఞాపకము చేయు పాపిష్ఠి జనము యొక్క మహాప్రస్థానము. ఈ కొండ క్రింద మొదటి ఆదాము యొక్క సమాధి ఉన్నదని పండితుల అభిప్రాయము. రెండవ ఆదాము అయిన క్రీస్తు ప్రభువు యొక్క రక్తాభిషేకముచే మరణమును జయించిన స్థలము.

ఇది యెరూషలేము బయట ప్రాకారమునానుకొనిపోవు ఉన్నత రహదారి ప్రక్కన గలదు. మరణశిక్ష పొందవలసిన వారు బాహాటముగా, భయంకరముగా ఇచ్చట చంపబడు దురు. ఎందుకనగా, వ్యాపారము నిమిత్తము పోవు ప్రయాణీ కులు ఈ విధమైన చిత్రహింసలతో కూడిన ఘోర మరణ మును కన్నులారా చూచి, భయకంపితులై, వారి జీవితము లలో ఇటువంటి శిక్షకు కారణములైన దుష్టకార్యములు చేయకుండెదరని. సిలువపై వ్రేలాడేవారు ఆకలికి, దాహము నకు, ఎండకు, చలికి పిచ్చెక్కి చనిపోయే వరకు వ్రేలాడ వలసినదే.

కాని, ప్రభువైన క్రీస్తు పాదములు తాకగానే ఈ కొండ చరిత్ర మారినది. ఇది ప్రకృతిని మార్చిన కొండ. ఇది భూలోకమును పరలోకముతో సమాధానపరచిన కొండ. తండ్రీ, కుమారులకు సహవాసం కలిగించిన కొండ. కఠిన మనస్కుడైన శతాధిపతి మనస్సును కరిగించిన కొండ. దొంగకు పరలోక ద్వారమును తెరచిన కొండ. మరణపు ముల్లును విరిచిన స్థలము. అన్యులను మార్చిన స్థలము. స్వజనులలో మార్పును కలిగించిన కొండ. శాపగ్రస్థమైన ఈ గొల్గొతా ఆశీర్వాదపు భూయిష్టమైనది. కన్నీటికి, వేదనకు స్థానమైన ఈ కొండ శాంతికి నిలయమైనది. మరణశిక్షకు మార్గమైన ఈ కొండ పరలోకమునకు బాటయైనది.

"మన అతిక్రమముల కొరకు ఆయన గాయపరచ బడెను. మన దోషములనుబట్టి ఆయన నలుగగొట్టబడెను. మన సమాధానార్ధమైన శిక్ష ఆయన మీద పడెను" (యెషయా 53:5) అన్నట్లుగా ఆయన మన కొరకు సిలువ వేయబడెను. ఆ కల్వరి కొండపై నిర్దోషమైన, నిష్కళంకమైన తన రక్తమంతా కార్చి, వర్తమాన భూత భవిష్యత్ కాలము లలో ఉన్న సకల మానవ జాతిని విమోచించెను.

నీవెన్నడైనా **గెత్సేమనే, గబ్బతా, గొల్గొతా** అను ఈ మూడు స్థలములను, వీటిలో ప్రభువు మన కొరకు చేసిన త్యాగమును ధ్యానించితివా? ఇప్పుడైనను ఆయన ప్రేమను ధ్యానించు. నేడే ఈ కల్వరి కొండకు వచ్చి, నీ పాపముల కొరకై పశ్చాత్తాపపడి, ప్రభువు ఇచ్చు ఈ గొప్ప రక్షణను సంపాదించుకొనుము. సిలువ యొద్ద నీ అంతరంగమును తెరచి, నీ పాపములను ఒప్పుకొనుము. ప్రభువు నీకు సహాయము చేయును గాక! ఆమేన్.

## అతి శ్రేష్ఠమైన ఆఖరి వారము

1. **మట్టలాదివారము - జయప్రవేశ దినము :** మత్తయి 21:1-11; మార్కు 11:1-11; లూకా 19:29-44; యోహాను 12:12-19.

2. **సోమవారము - అధికార ప్రయోగ దినము:** మత్తయి 21:18-22; మార్కు 11:12-19

3. **మంగళవారము - విమర్శనాత్మక దినము :** మత్తయి 22:15-46; మారుప 12:13-17; లూకా 20:21-44.


4. **బుధవారము-పాపవిమోచన దినము:** మార్కు 13:3-16.

5. **గురువారము - సిద్ధపరచుదినము :** మత్తయి 26:17-35; మార్కు 14:12-31; లూకా 7:36-38; యోహాను 13:1-31.

6. **శుక్రవారము - చిత్రహింస దినము :** మత్తయి 26:39-57; మార్కు 14:26-72; లూకా 22:39-71; యోహాను 18:1; 19:1-42.

7. **శనివారము - మౌనదినము :** మత్తయి 27:62-66; మార్కు 15:42-47.

8. **ఆదివారము - విజయోత్సవ దినము :** మత్తయి 28:1-10; మార్కు 16:2,7,9-11; లూకా 24:36-48; యోహాను 20:9-23.




# యేసుక్రీస్తు మరణము ద్వారా క్రొత్తనిబంధన

క్రీస్తు చావు సామాన్యము కాదు. ఆయన సామాన్యుడు కాదు. ఆయన చనిపోగా వింతగా నాలుగు గొప్ప సూచనలు జరిగెను. అవేవనగా – 1. దేవాలయపు తెర పైనుండి క్రింది వరకు రెండుగా చిరిగెను. 2. భూమి వణికెను. 3. బండలు బద్దలాయెను. 4. సమాధులు తెరువబడెను (మత్తయి 27:51,52)

**లోకమును కొనుటకై క్రీస్తు చనిపోయెను**

ఈ లోకము నొక పొలముతో క్రీస్తు (మత్తయి 13:38లో) పోల్చెను. ఈ పొలములో చాలా పని జరుగు చున్నది. (మత్తయి 13:1–8 చూడండి). అయితే 13:25లో శత్రువు అనే వాడు వచ్చి మంచి విత్తనముల మధ్యనే గురుగులు విత్తి పోయెను అని తెలియవచ్చెను. అయితే మరియొకటి, అదే పొలములో నొక ధనమున్నట్టు యొకడు చూచి అది కావలెనని చెప్పి దానిని విడిచి పెట్టి వెళ్ళి తనకు కలిగిన దంతయు అమ్మి గొప్ప పొలమును కొనెనని ఆశ్చర్యముగా ఈ అధ్యాయములో తెలియవచ్చెనది (13:44). క్రీస్తు గాక వేరొకడిట్లు చేయుటకు సాధ్యమవు తుందా? క్రీస్తు మాత్రమే తనకు కలిగినదంతయు అమ్మి సిలువ మీద క్రయముగా కట్టి తన రక్తముతో లోకమనే గొప్ప పొలమును కొని యున్నాడు. అది క్రీస్తు యొక్క అమూల్యమైన రక్తమే. లోకమును కలుగజేసిన వాడు తానే. గొప్ప వెలకట్టి తానే దానిని కొనిన వాడాయెను. ఆయన అనేకముగా స్తోత్రములు కలుగునుగాక!

1. స్వరక్తమిచ్చి క్రీస్తు సంఘముగా కొనెను (అపో. కార్య.20:28). 2. ఈ పొలమనే లోకమును కొనియున్నాడు. (మత్తయి 13:44). 3. ప్రత్యేకముగా ప్రతి విశ్వాసి ఆ కొనబడిన సంగతి కనిపెట్టి ఆచరణలో నుంచవలెను (1 కొరింథీ 6:19, 7:23)

**ముత్యము కావలెననియే క్రీస్తు చనిపోయెను**

క్రీస్తు ఈ గొప్ప లోకమనే పొలములో పని చేయునట్టు, సముద్రములో కూడ కృషి చేయుచున్నాడు. దానిలో తానొక కోత కోసికొనవలెనని ఆపేక్షించుచున్నాడు. కాబట్టి మత్తయి 13:47–50లో సముద్రములో వల వేయబడి నానావిధయు లైన చేపలతో నిండిన ఉపమానము వివరించెను.

1) సముద్రము యొక్క ఫలముగా ముత్యముగా దొరుకుచున్నది. క్రీస్తు సంఘము అన్యులలోనుండి దొరుకుచున్నదని దీని పాఠము.

2) అపాయము లేనిదే అట్టివి దొరకవు. మనుష్యులు ప్రాణాలకు తెగించి సముద్రములో దిగిపోయి ఆ చిప్పలని ఏరుకుని తీసుకు వస్తారు. అది సులభమైన పని కాదు. ఒక్కసారి తమ్మును మ్రింగగల పెద్దక్రూరమైన చేపలతో పోరాడి ఆ ముత్యములను పైకి తీస్తారు. సువార్త సేవ జరగనిదే సంఘము ఏర్పడదని దీని పాఠము. హల్లెలూయా!

3) శ్రమ ఫలముగా వేదనలో నుండి ప్రతి ముత్యము పుట్టునని చెప్పయుక్తమైనది క్రీస్తు వేదనలో సంఘము పుట్టెను.

4) ముత్యములో ఒక భాగము మరియొక భాగానికి వేరుగా నుండక వాక్యమనే దానికి మంచి సూచనగా నుండ ఆ ముత్యము యొక్క అమూల్య పదార్ధముగానున్నది. ఆ ముత్యమే క్రీస్తు సంఘానికి సాదృశ్యము. ముత్యము అమూల్యమైనదా? క్రీస్తు సంఘము కూడ అమూల్యమైనది. ఆ అమూల్యమైన ముత్యము కావలెనని క్రీస్తు తన అమూల్యమైన రక్తమును ధారపోసెను (1 పేతురు 1:18,19).

గనుక ఆ ముత్యము క్రీస్తు వేదన ఫలముగా లిఖించి నదని గమనించండి. అది ఒక పదార్థమైయున్నది. అలాగే క్రీస్తు సంఘమును ఆయన శరీరమనియు మందిరమనియు, ఆయన పెండ్లి భార్య అనియు ఎఫెసు పత్రికలో వర్ణింప బడినది.

**క్రీస్తు మన పాపములు క్షమించబడుటకై చనిపోయెను**

మత్తయి 26:28లో క్రీస్తు తన శిష్యులకు గిన్నె ఇచ్చినపుడు చెప్పినదేమనగా ఇది నా రక్తము అనగా పాప క్షమాపణ నిమిత్తము ఇది అనేకుల కొరకు చిందించబడు చున్నదని అనెను.

**క్రీస్తు చనిపోయినది క్రొత్త నిబంధనను స్థాపించుటకే**

ఇది అనేకుల కొరకు చిందించబడుచున్న క్రొత్త నిబంధన రక్తమని క్రీస్తు ఆనాడు పలికెను.

1. అది రక్తముతో ఆచరణలోనికి తేబడినది. ఆ రక్తము క్రీస్తు అమూల్యమైన రక్తము కనుక ఆ నిబంధన చిన్నది కాదు.

2. అది నిత్యమైనది ఎందుకనగా హెబ్రీ 13:20,21 లో నిత్యమైన నిబంధన రక్తమని రాయబడినది.

3. కాబట్టి కీర్తన 89:33,34 లో వ్రాయబడినట్లు ఆ నిబంధన అబద్ధము కానేరదు, మరియు ఎన్నడు రద్దుకాదు, మూడవదిగా అది మారిపోదు దేవునికి స్తోత్రము.

**గొర్రెల కాపరిగా క్రీస్తు చనిపోయెను**

యెషయా 53:10 చెప్పబడినట్లుగా మన విమోచనకై ఆలాగు అతని నలుగగొట్టుట యెహోవాకు ఇష్టమాయెను.

లేఖనములు నెరవేర్చుటకై క్రీస్తు చనిపోయెను

మనలను విడిపించుటకై క్రీస్తు చనిపోయెను

విమోచన క్రమధనముగా క్రీస్తు మనకొరకు చనిపోయెను అని తెలియుచున్నది మత్తయి 20:28

1. ఈ ప్రస్తుతపు దుష్ట కాలమునుండి క్రీస్తు తన చావు ద్వారా నమ్మిన వారిని విడిపించెను (గలతీ 1:14).

2. పితృ పరంపర్యము నుండి విడుదల కలిగెను. (1 పేతురు 1:18,19) ఆ పాత దానిని విడిపించునట్లుగా క్రీస్తురక్తము పని చేసెను.

3. పాపములనుండి విడుదల పొందితివి (ప్రకటన 1:6) అవును క్రీస్తు విమోచన రక్తము నమ్మిన వారిని కడిగి స్వతంత్రలునుగా చేసినది.

4. పాపములనుండి కూడా విడుదల కలిగినదని రోమా 6:22 నెరవేర్చుతున్నది పాపములు అనగా కొమ్మలు పాపము అనగా దాని వేరు క్రీస్తు పాపము నుండి అనగా దాని శక్తినుండి నమ్మినవారిని విడిపించెను.

5. శిక్షా విధి లేదు. ఎందుకు లేదు? క్రీస్తు తన రక్తములో దానిని అనుభవించి మ్రింగి వేసెను క్రీస్తు యందున్న వానికిప్పుడు ఏ శిక్షా విధి లేదని రోమా 8:1 పలుకుచున్నది.

నమ్మిన వారు తమ స్వంత సొత్తు కాదు. విలువపెట్టి కొనబడిరి. ఏ క్రీస్తు వారిని విమోచించెనో ఆ క్రీస్తు తానే ఇప్పుడు వెల ఇచ్చినందున తన సొత్తుగా నమ్మినవారిని చేసికొనియున్నాడు. (1 కొరింథీ 6:19,20).

మనుష్యులను సంతోష పరచుటకు బదులు విశ్వాసి యిప్పుడు వెలతోకొనబడి ప్రభువునకే అన్నిటిలో విధేయుడై యుండవలెను. ఇంకెన్నియూ కలవుగాని వివరించ సమయమిప్పుడులేదు. క్రీస్తు చనిపోయినది ఎందుకు మత్తయి సువార్తలోనే దానికి జవాబు ఉన్నది. ఈ గొప్ప చావు యొక్క ఉద్దేశము మీయందు పూర్ణ సిద్ధికి వచ్చెనో రాలేదో మిమ్మును మీరే పరీక్షించుకొని వాక్యము యొక్క కాంతిలోనే సంగతి పరిష్కరించండి.

దేవుడు మిమ్ములను దీవించును గాక!

## పాఠకులకు గమనిక

**'పరిశుద్ధత'** పత్రిక కావాలని అనేకమంది ఉత్తరాల ద్వారా, ఫోన్స్ ద్వారా అడుగుతున్నారు. "మీ పత్రిక ఫలానా చోట చూశాము. మా అధ్యాత్మిక జీవితానికి ఎంతో మేలు కరంగా ఉంది. దయచేసి మాకు కూడా పంపండి. మేము చందా కడతాము" అని అడుగుతున్నారు. అలా అడిగిన వాళ్ళందరికీ పంపాలంటే ఇప్పుడు చందా కట్టకుండా ఉచితంగా పత్రిక పొందు తున్న వాళ్ళందరికీ ఆపాలి. నేటి పరిస్థితులలో పత్రిక నిర్వహణ చాలా వ్యయప్రయాసలతో కూడుకొని ఉన్నప్ప టికీ, కేవలం విశ్వాసము ద్వారానే ఈ పత్రిక నడుపగలుగు తున్నాము. అయితే పాఠకులు చందా కట్టడం తమ బాధ్యతగా గుర్తించాలి. ఎందుకంటే మీరు చందా కట్టటం వలన ఇంకా అనేకమందికి పత్రిక పంపడానికి సాధ్యమవుతుంది. సంవత్సరమంతటికీ కలిపి కేవలం 200/- రూపాయలు అన్నది ఎన్నతగినది కాదు. కావున పాఠకులు సహృదయముతో ఆలోచించి చందా కట్టవలసినగా ప్రభువు పేరట వేడుకొనుచున్నాను.

**– ఎడిటర్**

# శ్రమల కాలము

## (Lent Days)

ఈ శ్రమల దినములను అందరూ ఆచరిస్తూ ఎక్కువ సమయం ప్రార్థనలో గడుపుతూ క్రీస్తు శ్రమలను ధ్యానిస్తూ, ఆధ్యాత్మికంగా పెరగటానికి ఈ శ్రమలకాలం ఎంతో ఉపయోగపడతుంది. ఈ 40 రోజుల శ్రమల కాలంలో మధ్యలో వచ్చే ఆదివారాలను లెక్కించరు. ఇవి 40 రోజులే ఎందుకు అంటే బైబిల్లో 40కి చాలా ప్రాముఖ్యత ఉంది. నోవహు కాలములో జలప్రళయం 40 దినాలు, మోషే దైవ సన్నిధిలో గడిపినది 40 దినాలు, ఏలియా 40 రోజులు ఉపవాసం ఉండి శక్తిని పొందుకున్నాడు, మోషే 40 రోజులు సీనాయి కొండ మీద గడిపి 10 ఆజ్ఞలు పొందాడు, కనానులో వేగుల వారు 40 దినాలు పర్యవేక్షించారు, నినివే వారికి హెచ్చరిక 40 దినాలు, గొల్యాతును ఇశ్రాయేలీయులు ఎదుర్కొనినది 40 దినాలు, యేసుక్రీస్తు దేవుని పరిచర్యకు ముందు 40 దినాలు ఉపవాసం ఉన్నారు.

ఇందునుబట్టి క్రీ.శ.6వ శతాబ్దములో పోప్ ది గ్రేట్ గ్రెగరి (Gregory the Great) లెంట్ కాలమును క్రమపరిచాడు. మన ఆచారము ప్రకారము యేసుక్రీస్తు శ్రమల కాలము తరువాత సిలువ మరణము పొందలేదు. లెంట్ డేస్ తరువాత దేవుని పరిచర్య ప్రారంభించాడు. Lent అను పదము Anglo-Sexon పదమైన Leneten నుండి పుట్టినది. Leneten అను పదానికి చీల్చు, పగులగొట్టు, చిగురించుటకు ఆరంభం, వసంతకాలం అను అర్థాలు ఉన్నాయి లెంట్ కాలము అనగా ఉపవాస కాలము అని అర్థముగా చెప్పుకొనుచున్నాము. ఉపవాసకాలం అను మాట సంస్కృత పదము నుండి పుట్టినది. ఇది రెండు ధాతువుల సమ్మేళనము ఉప+వాసము. ఉప=తగ్గి, వాసము=నివాస స్థలము అనగా తగ్గి నివసించుట లేదా పస్తుండుట.

భస్మము లేక బూడిద (Ash) అనునది అగ్ని నుండి గాని, యజ్ఞములో దహించబడిన జంతువు నుండి మిగిలిన అవశేషము బూడిద అంటారు. శ్రమ దుఃఖ విషయములకు బైబిల్లో గోనెపట్ట కట్టుకొనుట, బూడిదలో కూర్చుండుట, బూడిద రాసుకొను, తలపై చల్లుకొనుట మొదలైనవి గుర్తుగా చెప్పబడినవి. ప్రతిదినము దేవాలయములో అర్పింపబడు బలులు అవశేషము ప్రతి సాయంత్రము పట్టణము నుండి బయట పారవేయబడుతుంది. ఇందుకు బూడిద వేయబడు లోయ కలదు (యిర్మీయా 31:40).

**గోనెపట్ట కట్టుకొనిన కొందరు :** నీనివే పట్టణస్తులు (యోనా 3:6), ఆహాబు (1రాజులు 21:27), బెన్హదదు సేవకులు (1రాజులు 20:32), ఇశ్రాయేలీయుల రాజు (2రాజులు 6:36), యాకోబు ఆది.37:34), మొర్దెకై (ఎస్తేరు 4:1), దానియేలు (దానియేలు 9:2).

లెంట్‌లో (Lent) ఉపవాసముండుట క్రైస్తవ సంఘానికి ఒక సవాలు. ఉపవాస కాలము తరువాత విశ్వాసికి నూతనోత్తేజము, నూతన బలము కలుగును. దేవునికి సమీపస్తులగుటకు ఇది ఒక మార్గము. నెస్తెయా (Nestia) అను గ్రీకు పదము నుండి ఉపవాసము అను అర్థము వచ్చును. యూదా జనాంగము సోమవారం, గురువారం ఉపవాసము ఉందురు. పరిసయ్యుడు వారమునకు రెండు పర్యాయములు ఉపవాసము ఉందురు. ఈస్టర్ పండుగకు సిద్ధపాటుగా ఉపవాసము ఉండు ఆచారము సనాతనముగా ఉండునట్లు తెలియుచున్నది. దీని గురించిన ప్రస్తాపన ఐరేబియాస్ (Irenaesus 97-202 A.D) మరియు తెర్తుల్లియన్ (Tertullian 186-220 A.D.) అనువారు వ్రాసిన గ్రంథములలో ఈ విషయము కనిపించును.

బైబిల్లో ఉపవాసము ఉన్న కొందరు: యేసుప్రభువు (మత్తయి

4:2), నెహెమ్యా (నెహె. 1:4), ఎస్తేరు (ఎస్తే. 4:15-16), మొర్దెకై (ఎస్తే. 4:16), నీనివే వారు (యోనా 3:5-10), దావీదు (2సమూ. 12:16), దానియేలు (దాని. 9:3).

**ఉపవాసమనగా :**

ఉ = ఉపేక్షించుకొని

ప = పరీక్షించుకొని

వా = వాక్య

స = సందేశముతో

ము = ముందుకు సాగుట.

ముగింపుగా లెంట్ కాలము సార్వత్రిక క్రైస్తవ సంఘానికి ఆత్మీయతకు దోహపడు ఉపవాస కాలముగా మనం గుర్తించుచున్నాము. ప్రభువు మానవుడై మన రక్షణకై శ్రమపడిన విధమును జ్ఞాపకము చేసుకొని ఈ ప్రత్యేక దినమును మనము జ్ఞాపకము చేసుకొనుట మనకెంతో ఆశీర్వాదము. పరలోకానికి దారి సిలువ దగ్గర నుండే మొదలవుతుంది. సిలువను నామకార్ధముగా ధ్యానిస్తే దానిలో దాగి వున్న యేసయ్య ప్రేమను మనం చూడలేము. మనం ఆ శ్రమలను ఉపవాసము ద్వారా నలుగగొట్టబడి ప్రార్థనతో ధ్యానిస్తే ఆ సిలువ విజయం మనం పొందగలం. అలా ఈ ఉపవాస కాలములోనై దేవునికి దగ్గర కావాటానికి ప్రార్థనతో సిద్ధపడాలి. ఈ శ్రమల దినాలను ఆచరిస్తున్న వారిని వారి కుటుంబాలను దేవుడు అత్యధికముగా దీవించును గాక!


## ఇంటర్నెట్‌లో తెలుగు బైబిల్

**www.onlinetelugubible.net**

**మీరు ఎక్కడున్నా సరే, మీ స్మార్ట్ ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్‌లలో తెలుగు బైబిల్ చూడవచ్చును. అంతేకాక తెలుగు-ఇంగ్లీష ప్యారలల్ బైబిల్, తెలుగు ఆడియో బైబిల్, తెలుగు బైబిల్ ఎన్‌సైక్లోపీడియా, తెలుగు ఆడియో, వీడియో పాటలు, తెలుగు పాటల రచనలు, అద్భుత సాక్ష్యములు, తెలుగు క్రైస్తవ సినిమాలు, బైబిల్ వాల్‌పేపర్స్, తెలుగు క్రైస్తవ పుస్తకములు, క్రైస్తవ వివాహ వేదిక, మీ ప్రార్థన అవసరతల కొరకు ప్రార్థనా గది... ఇంకా మరెన్నో మీ కోసం... నేడే దర్శించండి...**








## చందాదారులకు
## జన్మదిన ప్రకటనలు ఉచితం

మీ లేదా మీ కుటుంబ సభ్యుల యొక్క 5వ తేదీ తర్వాత తేదీలలోని సందర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే ఫుల్ ఫోటోని **Whatsapp** ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్ట్‌లో పంపకూడదు.

## గమనిక

పాఠకుల నుండి కవితలు, కథలు కోరబడు చున్నవి. ఉత్తమ కవితలు, కథలకు బహుమతి కూడా ఉంటుంది. ఒక తావు (రెండువైపులా) మించకుండా వ్రాసి 20వ తేది లోపు మాకు చేరేలా పంపించండి. లేదా స్కానింగ్ చేసి మా ఈ-మెయిల్ అడ్రస్‌కు పంపగలరు. holiness.ierf@gmail.com

# బైబిలు కథలు - యాకోబు

పిల్లలూ బాగున్నారా? ఈ నెలలో మీకు వేసవి సెలవులు ఇస్తారు కదా! మరి ఈ వేసవి సెలవులలో ఏం చెయ్యాలనుకుంటున్నారు. చాలామంది వేరే ఊర్లలో ఉన్న బంధువుల ఇళ్ళకు వెళ్తుంటారు కదా! ఎప్పుడు సెలవులు వచ్చినా బంధువుల ఇళ్ళకు వెళ్లటం నా చిన్నతనం నుండి చూస్తున్నాను. మరి ఈ సెలవులను మనం దేవునికి ఇష్టంగా గడిపితే దేవుడు మనకి బోలెడన్ని ఆశీర్వాదాలు ఇస్తాడు కదా! అయితే మీరు ఈ సెలవులలో బైబిల్‌ను ఒకసారి పూర్తిగా చదవండి. ఈ నెలలో మనం యాకోబు కథ తెలుసుకోబోతున్నాము కదా! దేవుడు యాకోబుని తల్లి గర్భములో ఉన్నప్పుడే ఎన్నుకొని ఆయన ద్వారా తన జనాంగమును ఏర్పాటు చేసుకున్నాడు. మరి మనం కథలోకి వెళ్దాము.




ఇస్సాకు ఏశావు, యాకోబు పుట్టినప్పుడు 60 సంవత్సరాలు. వాళ్ళిద్దరూ కవల పిల్లలు. ముందు ఏశావు పుడతాడు. ఏశావు మడిమను పట్టుకొని యాకోబు పుడతాడు. వాళ్ళు పెరిగి పెద్దవాళ్ళయ్యి ఏశావు వేటగాడు అవుతాడు, యాకోబు సాధువుగా ఉండి గుడారాలలో ఉంటాడు. ఏశావు అరణ్యములో జంతువులను వేటాడి మాంసము వండి తన తండ్రియైన ఇస్సాకు పెడుతూ వుండటం వలన ఇస్సాకుకు ఏశావు అంటే ఎక్కువ ప్రేమ చూపిస్తాడు. యాకోబు తల్లికి సహాయం చేస్తూ గుడారములో ఉండటం వలన రిబ్కా యాకోబును ప్రేమిస్తుంది.

ఒకరోజు యాకోబు కలగూర వంటకము వండుతూ ఉంటాడు. అప్పుడు ఏశావు పొలము నుండి బాగా అలసిపోయి వస్తాడు. యాకోబు వండుతున్న ఎర్రఎర్రని ఆ వంటకము చూచి 'నేను బాగా అలసిపోయి వున్నాను, నాకు కొంచెము పెట్టు' అని అడుగుతాడు. అప్పుడు యాకోబు 'అయితే నీ జ్యేష్ఠత్వమును ఈ రోజు నాకు యివ్వు' అని అడుగుతాడు. అప్పుడు ఏశావు 'నేను చావబోతున్నాను కదా జేష్ఠత్వము నాకెందుకు' అని అంటాడు. 'అయితే ప్రమాణం చెయ్యి' అంటాడు. అప్పుడు ఏశావు ప్రమాణం చేసి జ్యేష్ఠత్వాన్ని అమ్మివేసుకుని యాకోబు పెట్టిన ఆ చిక్కుడు కాయల వంటకము తిని, త్రాగి వెళ్ళిపోతాడు. ఆ విధంగా దేవుడు తనకు ఇచ్చిన జ్యేష్ఠత్వాన్ని వదులుకుంటాడు. ఏశావుకి 40 సంవత్సరాల వయస్సు వచ్చినప్పుడు యహూదీతు, బాశెమతు అను వారిని పెండ్లి చేసుకుంటాడు. వాళ్ళు ఇస్సాకుకి, రిబ్కాకి మనోవేదన కలుగజేస్తారు. ఇస్సాకు బాగా ముసలివాడై సరిగా కళ్ళు కనబడకుండా ఉంటాయి.

ఒకరోజు ఇస్సాకు ఏశావును పిలిచి నేను ఎప్పుడు చనిపోతానో నాకు తెలియదు, నువ్వు అడవికి వెళ్ళి, నా కోసం వేటాడి మాంసము వండుకుని రుచిగల భోజనము తీసుకురా, నేను చావక ముందు నిన్ను ఆశీర్వదిస్తాను అని చెప్తాడు. ఏశావు వేటాడటానికి అడవికి వెళ్తాడు. ఆ మాటలు రిబ్కా విని, యాకోబుతో చెప్పి, మందకు వెళ్ళి రెండు మంచి మేకపిల్లలను తీసుకురా, నేను వంట వండి ఇస్తాను, ఏశావు వచ్చే లోపు నీ తండ్రి నిన్ను ఆశీర్వదించునట్లు ఈ భోజనము తీసుకెళ్ళి మీ తండ్రికి ఇవ్వు అని చెప్తుంది. అప్పుడు యాకోబు 'నా అన్నకు ఒళ్ళంతా వెంట్రుకలు వున్నాయి, నా శరీరం నున్నటిది కదా, ఒకవేళ

తండ్రి నన్ను తడిమి చూస్తే నేను ఆయన దృష్టికి వంచకుడుగా అనిపిస్తే నన్ను శపిస్తాడు కాని, దీవించడు కదా' అని తన తల్లియైన రిబ్కాతో చెప్తాడు. అప్పుడు రిబ్కా 'నా కుమారుడా, ఆ శాపం నా మీదకి వస్తుంది. నువ్వు నా మాట మాత్రం విని, వెళ్ళి వాటిని నా దగ్గరకు తీసుకొని రమ్మని చెప్తుంది. అప్పుడు యాకోబు తల్లి మాట విని వాటిని తీసుకొని వచ్చినప్పుడు రిబ్కా ఇస్సాకుకు ఇష్టమైన రుచిగల భోజనము సిద్ధము చేసి, ఏశావు యొక్క వస్త్రములను యాకోబుకు తొడిగించి, మేకపిల్లల చర్మమును అతని చేతులు, మెడ మీద నున్నగా ఉన్న చోట కప్పి, భోజనముతో తండ్రి యొద్దకు పంపిస్తుంది. యాకోబు తండ్రి వద్దకు వెళ్ళి 'నా తండ్రీ' అని పిలుస్తాడు. అప్పుడు ఇస్సాకు 'ఏమి నా కుమారుడా, నీవు ఎవరవు' అని అడుగుతాడు. అప్పుడు యాకోబు 'నేను ఏశావు అను నీ జ్యేష్ఠ కుమారుడను, నీవు నాతో చెప్పిన ప్రకారము చేశాను, నేను వేటాడి తెచ్చిన దానిని తిని నన్ను దీవించు తండ్రీ' అని చెప్తాడు. అప్పుడు ఇస్సాకు 'ఇంత త్వరగా నీకు ఎలా దొరికింది' అని అడిగినప్పుడు 'నీ దేవుడైన యెహోవా నా ఎదుటకు దానిని రప్పించినందువల్లనే' అని చెప్తాడు యాకోబు. 'అయితే, నా దగ్గరకు రా, నేను నిన్ను తడవి చూచి, నీవు ఏశావువో కాదో చూస్తాను' అని చెప్పినప్పుడు యాకోబు తండ్రి దగ్గరకు వస్తాడు. ఇస్సాకు యాకోబును తడవి చూచి 'స్వరము యాకోబుదే గాని చేతులు ఏశావు చేతులు, ఏశావు అను నా కుమారుడవు నీవేనా' అని అడుగగా, యాకోబు 'నేనే' అని చెప్తాడు. అప్పుడు ఇస్సాకు యాకోబు తెచ్చిన భోజనము తిని, ద్రాక్షారసము త్రాగుతాడు. తర్వాత యాకోబును దీవిస్తాడు. ఇస్సాకు యాకోబును దీవించిన తర్వాత యాకోబు తండ్రి ఎదుట నుండి వెళ్ళిపోగానే, వెంటనే ఏశావు తండ్రి చెప్పినట్లు, వేటాడి వండిన భోజనము తీసుకొని తండ్రి దగ్గరకు వచ్చి 'నా తండ్రీ, నన్ను దీవించునట్లు నేను వేటాడి తెచ్చిన దానిని తిని' అని తండ్రితో అనినప్పుడు, ఇస్సాకు 'నీవెవరవు' అని అడుగుతాడు. అప్పుడు ఏశావు 'నేను ఏశావు అను నీ జ్యేష్ఠకుమారుడను' అని చెప్తాడు.

అప్పుడు ఇస్సాకు గడగడ వణుకుతూ 'అయితే వేటాడిన భోజ్యములను నా వద్దకు తెచ్చిన వారెవరు? నీవు రాకముందు నేను వాటిని తిని అతనిని నిజముగా దీవించితిని. అతడు దీవించబడినవాడే' అని అంటాడు. అప్పుడు ఏశావు పెద్దగా ఏడుస్తూ 'నా తండ్రీ, నన్ను కూడా దీవించు' అని అడుగుతాడు. అప్పుడు ఇస్సాకు 'నీ తమ్ముడు కపటోపాయముతో వచ్చి నీకు రావలసిన దీవెన తీసికొని పోయెను' అని అంటాడు. తనకు రావలసిన దీవెనలను తీసుకున్నందుకు ఏశావు యాకోబు మీద పగబడతాడు. నా తండ్రి చనిపోయినప్పుడు వస్తాడు కదా అప్పుడు చంపుతాను అని అంటాడు. ఆ మాటలు రిబ్కా విని యాకోబును పిలిచి 'నీ అన్న నిన్ను చంపటానికి నిశ్చయించుకొని తనను ఓదార్చుకున్నాడు. కాబట్టి నా కుమారుడు నీవు నా మాట విని హారానులో ఉన్న నా అన్న అయిన లాబాను వద్దకు వెళ్ళి, నీ అన్న కోపము చల్లారే వరకు అక్కడే వుండు. ఒక్కరోజే మీ ఇద్దరిని నేను ఎందుకు పోగొట్టుకోవాలి' అని అంటుంది. ఇస్సాకు కూడా యాకోబును పిలిచి 'నీవు తాతయైన బెతూయేలు ఇంటికి వెళ్ళి నీ మామ లాబాను కుమార్తెలలో ఒకదానిని పెళ్ళి చేసుకో' అని చెప్పి ఇంట్లో నుండి పంపించి వేస్తారు.

యాకోబు బెయేర్షెబా నుండి బయలుదేరి హారాను వైపు వెళ్ళుచూ చీకటి పడినందున ఆ రాత్రి అక్కడే ఉండి, అక్కడ ఉన్న రాళ్ళలో ఒక రాయి తీసుకుని తల క్రింద పెట్టుకొని పడుకుంటాడు. అప్పుడు యాకోబుకు ఒక కల వస్తుంది. ఆ కలలో ఒక నిచ్చెన భూమి మీద నుండి ఆకాశములోకి వేయబడి వుంటుంది. దాని మీద నుండి దేవదూతలు ఎక్కుతూ దిగుతూ వుంటారు. అప్పుడు దేవుడు ఆకాశము లోనుండి యాకోబుతో మాట్లాడుతూ 'నేను అబ్రాహాము, ఇస్సాకు దేవుడను. నీవు పండుకొనియున్న యీ భూమిని నీ సంతానమునకు ఇస్తాను' అని చెప్తాడు.

పిల్లలూ, మిగతా కథ మనం వచ్చే నెలలో తెలుసు కుందాము. యాకోబు కథ చాలా పెద్దది. ఇంకా రెండు మూడు నెలలు మనం ఈ కథ చెప్పుకోవాల్సి ఉంటుంది. దేవుడు మిమ్మును దీవించును గాక!

సాక్ష్యము

# శిఖాకొల్లి పార్వతి చంద్రశేఖర్

**శ్రమలయందును అతిశయపడుదుము (రోమా 5:3)**

మా తండ్రిగారు చందలూరి రామారావుగారు. అన్నపూర్ణమ్మ మా తల్లిగారు. ఇద్దరు సంతానం. నా సహోదరుడు నేను. నా పేరు పార్వతి. మేము వినుకొండలో జీవించేవాళ్ళం. నా చిన్నతనంలో మా తల్లిగారు చాలా అస్వస్థతకు గురై దాదాపు 15 సంవత్సరాలు మంచంలో ఉండినది. మా తండ్రిగారికి మేనరికం ఉండినను మా అమ్మను వివాహం చేసుకొనినందున మా నాన్నగారి బంధువులు మా అమ్మకు చేతబడి చేయించారని అనుకొనేవారు. నేను మా ఇంట్లో విగ్రహాల ముందు కూర్చుని మా అమ్మ ఆరోగ్యం కొరకు మా అమ్మని బాగుచెయ్యమని ఏడ్చేదానను. మేము వైశ్యులం. అనేక విగ్రహాలకు పూజచేసే దానను. అటువంటి పరిస్థితులలో మా బంధువు ఒకాయన మా అమ్మగారికి యేసుప్రభువును గురించి చెప్పి రోమన్ క్యాథలిక్ మందిరానికి నడిపించారు. మా అమ్మగారిని మంది రానికి తీసుకెళ్ళాలంటే ఒంటెద్దు బండి కట్టించి అమ్మని పడుకో బెట్టి తీసుకొని వెళ్ళేవారు. మందిరంలో గురువులు మా అమ్మను తొమ్మిది వారాలు అలా మందిరానికి తీసుకొని రమ్మన్నారు. తొమ్మిదవ వారంలో దేవుడు వారికి బయలుపరచిన రీతిలో హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. ఆమె నడువలేదు. అయితే హాస్పిటల్‌లో చేర్చిన తర్వాత - పదిహేను రోజులకే ప్రభువు మహా కృపవలన అమ్మ లేచి నడవడం ప్రారంభించింది. ఒకరోజు నేను యేసయ్య మందిరములోనికి ఒంటరిగా వెళ్ళాను. మొదటిసారి అక్కడే దేవుని సన్నిధిని అనుభవించాను. అప్పటినుండి ప్రభువు అంటే ఎవరో తెలుసుకొని ఆయన యందు విశ్వాసముంచి ప్రార్థన చేసుకొనేదానను.

నా 17వ యేట నా వివాహం గురించి ప్రస్తావన వచ్చి నపుడు నన్ను చూడవచ్చే వారికి మా ఇంటి చుట్టు ప్రక్కల వారు - మేము యేసయ్యను నమ్ముకొన్నామని చెబుతుండేవారు. అందువలన నాకు వచ్చిన సంబంధాలు అన్ని ఫలించలేదు. మా అమ్మగారికి ప్రభువును నమ్మిన వారికి నన్నిచ్చి పెండ్లి చేయాలని ఆశ. మా నాన్నగారు తీవ్రమైన వ్యతిరేకత చూపించినపుడు ఇంత గొప్ప జబ్బును బాగు చేసిన ప్రభువే నా వివాహం నిర్ణయిస్తాడని మా అమ్మ చెప్పేది. శిఖాకొల్లి చంద్రశేఖర్‌గారు చీరాల వాస్తవ్యులు. ఆయన బట్టలషాపులో పనిచేస్తుంటారు. మేము యేసుప్రభువును నమ్ముకున్నామని ఆయనకు తెలియదు. 1978 జూన్ 18న మాకు వివాహము జరిగినది. వివాహమైన నాటినుండి నా భర్తగారు నన్ను ప్రభువుకు దూరం చెయ్యాలని ఎంతగానో ప్రయత్నించారు. ఆయన చాలా కోపం గలవాడు. నన్ను బైబిలు చదువనిచ్చేవాడు కాదు. ప్రార్థన చేసుకోనిచ్చేవాడుకాదు. బైబిలు కనిపిస్తే కాల్చివేస్తాను అనేవాడు. బైబిలును రహస్యంగా దాచిపెట్టుకొని చదివేదానను. దేవునిబిడ్డలు మా ఇంటికి వస్తే రానిచ్చేవాడు కాదు. బైబిలు కనబడితే తగులబెడతాననేవాడు.

నాకు ఇద్దరు పిల్లలు ఒక బాబు, ఒకపాప. పిల్లలనిద్దరిని బలవంతముగా విగ్రహాల వద్ద కూర్చుండ బెట్టేవాడు. నన్ను కూడా విగ్రహారాధన చెయ్యమని బలవంత పెట్టేవాడు. నేను మాత్రం అందుకు ఎన్నడు సమ్మతించలేదు. నేను ఆదివారం కూరగాయలు కొనడానికి బజారు వెళ్ళి అక్కడ సమీపంలో ఉన్న ఓ చర్చికి వెళ్ళి పదినిమిషాలు కూర్చుని మరలా ఇంటికి వెంటనే వచ్చేదాన్ని. నా వివాహం అయిన తర్వాత 19 సంవత్సరాలు రహస్యంగా చర్చికి వెళుతూ ఎక్కువసేపు చర్చిలో కూర్చుండలేక పోయానని బాధపడే దానను. ఎప్పటికైనా నా భర్తను దేవుడు మారుస్తాడని ఆయన కోసం ప్రార్థించేదానను.

నాకు మొదటి కాన్పు సమయములో సాతానుడు నాకు కనబడి పిల్లవానిని తీసుకొని పోవడం చూచాను. ఆ సంగతి మా అమ్మకి చెబితే - దేవుడు అలా జరగనివ్వడు అని అన్నది. అయితే హాస్పిటల్‌లో బాబుకు వెయ్యవలసిన సూదిమందుకు పొరపాటున మరొక సూదిని నర్సు మార్చివేసింది. అప్పుడు బాబుకు చాలా అపాయము కలిగినది. అయినా ప్రభువు కాపాడాడు. మా అమ్మ బహుగా ప్రార్థించినది. ప్రభువు ఆమె ప్రార్థన దేవుడు ఆలకించాడు.

ఇలా కొంతకాలం జరిగిన తర్వాత పిల్లలు కూడా పెద్ద

వారైనపుడు వారు ప్రభువునందు విశ్వాసముంచి ప్రార్థించే వారు. వారిని, నన్ను కూడ నా భర్త తన మొండివైఖరితో అప్పుడప్పుడు విగ్రహాల దగ్గర కూర్చోబెట్టేవారు. అయినా వారు యేసయ్య మీదనే విశ్వాసముంచేవారు. నాకు మనస్సులో నెమ్మది లేని జీవితం అయింది. నెమ్మదిలేని జీవితం ఎందుకు ప్రభువా నన్ను తీసుకొని వెళ్ళు అని ప్రార్థించేదానను. ఒకరోజు అపాయ కరమైన స్థితిలో నా కుమార్తెను ఆస్పత్రిలో చేర్చాము. అప్పుడు ఒక దేవుని సేవకురాలైన సహోదరి వచ్చి పాప ప్రక్కన కూర్చుని నీ పాపాలన్ని ప్రభువు దగ్గర ఒప్పుకో అమ్మా అని చెప్పింది. పాప దేవుని ప్రార్థిస్తూ దేవుని దగ్గరకు వెళ్ళిపోయింది.

ఈ సంఘటనతో నా భర్త మానసికంగా కృంగి పోయాడు. మనశ్శాంతి లేక ఎంతో బాధపడేవాడు. ఈ సంఘటనతో అయిదు నెలలు ప్రార్థన చేసుకోలేక పోయాను. ఒక్కదినం కూడా వాక్యం సరిగా చదవలేక పోయేదానిని. ఒక దినాన బైబిలు తీసుకొని చదవడానికి తెరిచాను. యెహెజ్కేలు గ్రంథము 36వ అధ్యాయం 6వ వచనం నుండి 15వ వచనం వరకు చదివాను. "...మీరు అన్యజనుల వలన అవమానము నొందితిరి గనుక రోషముతోను కోపముతోను నేను మాట ఇచ్చియున్నాను" అని ప్రారంభించి 15 చివరిలో "నిన్ను గూర్చి అన్యజనులు చేయు అపహాస్యము నీకు వినపడకుండ చేసెదను. జనుల వలన కలుగు అవమానము నీవిక భరింపవు" అని చదివాను. అలా చదువుకొనుచుండగా 11వ వచనం – "మునుపటి కంటె అధికమేలు మీకు కలుగచేసెదను అప్పుడు నేను యెహోవానై యున్నానని మీరు తెలుసుకొందురు" అన్న మాట నా హృదయాన్ని తాకింది. దేవుడే నాతో ఈ వాక్యం ద్వారా మాట్లాడినాడని భావించి ఆ మాటయందు విశ్వాస ముంచాను. ప్రభువు ఇలా మాట్లాడిన కొద్దిరోజులకే నేను టేపు రికార్డులో దేవుని పాటలు పెట్టినపుడు నా భర్తకూడా వింటుండే వారు. ప్రభువు అంటే ఇష్టంలేని ఆయన ఆ పాటలను వినడం మొదలుపెట్టాడు. కొన్నిరోజులకు ఆయనే ఆ పాటలు పెట్టుకొని వినడం ప్రారంభించాడు.

మా పాప చనిపోయిన తర్వాత నేను మరికొందరు సహోదరీలు ప్రార్థిస్తున్నప్పుడు ఆయన అభ్యంతరం చేయలేదు. పాప చనిపోయిన తర్వాత అయిదు నెలలకు ఆయన మొదటి సారి బైబిలు చదివారు. అప్పుడే నేను ఇంటిలో నుండి కొన్ని విగ్రహాలను తీసివేశారు. ఆ తర్వాత ఆయన మారుమనస్సు పొందారు. నా భర్త ప్రభువును నమ్మిన కొన్ని రోజులకే నేను బాప్తిస్మం తీసుకున్నాను. నా భర్తతో కలిసి మొదటిసారి బైబిలు చదివి ప్రార్థించుకున్నాను. ఆ దినమున మరికొన్ని విగ్రహాలను ఇంట్లోంచి తీసివేశారు. నా భర్త మొదటి సారి ఓ సహోదరితో కలిసి ప్రార్థనా మందిరానికి వెళ్ళాను. అక్కడ దేవుని వాక్యము ఆయన హృదయాన్ని కదిలించింది. ఏదో క్రొత్త అనుభూతితో ఆయన ఇంటికి వచ్చారు. తర్వాత ఆయన ప్రభువు వద్ద ఆయన పాపములు ఒప్పుకున్నారు.

ఆయన గత 25 సంవత్సరాలుగా సిగిరెట్లు త్రాగుచుండే వారు. ఆ బలహీనత ఆయనను వదలలేదు. ప్రభువు అత్యంత కృపవలన నుండి దాని నుండి ప్రభువు శాశ్వతంగా ప్రభువు దూరంచేశారు. తర్వాత నా భర్త బాప్తిస్మము తీసుకున్నారు. ఆయన ప్రభువు సన్నిధిలో ఎంతో సంతోషించారు. ఎంతో ఆనందంగా ఉండేవారు. ఇలా ఉంటున్న సమయములో కొన్ని శోధనలు మా కుటుంబములో వచ్చినవి. నాకు బ్రెస్టుక్యాన్సరు వచ్చింది. డాక్టరు పరీక్షించి కేన్సరుగా నిర్ధారించి వైద్యం నిమిత్తం మద్రాసు అడయారులోని కాన్సరు ఆస్పత్రికి వెళ్ళాం. అక్కడ నాలుగునెలలు కరెంటు పెట్టి ఆపరేషన్ చేసి రొమ్మును తొలగించాలని పరీక్ష నిమిత్తం 12 ముక్కలను ల్యాబ్‌కు పంపగా మిగలిన గడ్డలో ఒక్క కాన్సర్ కణం కూడా లేదని రిపోర్టు వచ్చింది. కరెంటు పెట్టి ట్రీట్‌మెంట్ ఇస్తూ ఉండడం వల్ల చివరికి గడ్డ కరిగిపోయింది. అంగుళంకు చేరినపుడు ఆపరేషన్ చేసి రొమ్మును పూర్తిగా తొలగించారు. మేము ప్రభువును నమ్ముకున్నామని మా బంధువులు కూడా దూరమైపోయారు. హాస్పిటల్‌లో నా భర్తగారు మాత్రమే అన్ని చేశారు. మా ఇరువురికి ప్రభువే తోడుగా ఉండినాడు. ఈ మహా విపత్తు నుండి కాపాడిన ప్రభువుకు వందనములు.

మేము చీరాలలో కరపత్రాలు పంచడం ప్రారంభిం చాను. మా బాబు పేరు రమేష్. యం.సి.ఎ. చదివి హైదరా బాదులో ఉద్యోగం చేస్తున్నాడు. నా కుమారుని చదువుకు అవసరమైన ధనం దాదాపు ఒక లక్షా ఇరవై వేలు రెండు మూడు రోజుల్లోనే ప్రభువు సమకూర్చి ఇచ్చాడు. చీరాలలోనే మందిరం ప్రక్కన అపార్టుమెంటు కట్టితే అందులో ఒక ఫ్లాటు కొన్నాము. మా కొరకు ప్రార్థించండి.

# లోకంతీరు

**(పుట్టుక చావు మధ్య సంబరం)**

**"నీ చేతిపనియైన నీ ఆకాశములను నీవు కలుగజేసిన చంద్రనక్షత్రములను నేను చూడగా నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు? దేవునికంటె వానిని కొంచెము తక్కువ వానిగా చేసియున్నావు. మహిమ ప్రభావములతో వానికి కిరీటము ధరింపజేసియున్నావు. నీ చేతి పనుల మీద వానికి అధికారమిచ్చి యున్నావు " కీర్తనలు 8:3-6.**

**పుట్టుక**

**దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను (ఆది.2:7)**

డబ్బు ఎంత సంపాదిస్తే తనకు సరిపోతుంది అన్నదానికి మితం లేదు. డబ్బు సంపాదించడానికి రకరకాల మార్గాలు అన్వేషిస్తుంటాడు. ఉద్యోగం ద్వారానో, వ్యాపారం ద్వారానో వచ్చే డబ్బు తన విలాసాలకి సరిపోకపోతే ఇంకా ఇతర మార్గాల ద్వారా సంపాదించాలని కోరుకుంటాడు. ఒక మనిషి తన కొరకు రోజుకి వెయ్యి రూపాయలు ఖర్చు చేస్తే 70 సంవత్సరాలకు 2 కోట్ల 52 లక్షలు ఖర్చు చేస్తాడు. ఒకవేళ ఆ మనిషి 10 కోట్లు సంపాదించినా ఇంకా సంపాదించాలి అనుకుంటాడు. చనిపోయే వరకు కూడా సంపాదిస్తూనే ఉంటాడు. ఈ లోకములోని భోగాలను అనుభవించడానికే మనిషి సంపాదిస్తుంటాడు. ఇదంతా తన 'ఘనత' కోసమే. మనిషి తన ప్రతి అంశములోను ఘనత చూపించుకోవాలని ఆరాటపడుతుంటాడు. ఈ లోకంలో జీవించే మనుష్యుల ముందు తన గొప్పతనాన్ని ప్రదర్శించుకొని 'ఘనత' పొందాలని కోరుకుంటాడు. అయితే మనిషి దేనినైతే తనకు ఘనముగా ఎంచుకుంటాడో దానిని దేవుడు అసహ్యించుకుంటాడు. **"మనుష్యులు ఘనముగా ఎంచబడినది దేవుని దృష్టికి అసహ్యము"** లూకా 16:15. అంటే మనుష్యులు తమ ఘనతకోసం ప్రాకులాడే ప్రతిదాన్ని దేవుడు పెంటలాగా అసహ్యించుకుంటాడు. ఒక మనిషి '**నేను**' అనుకోవడం ప్రారంభించిన తర్వాత తన '**స్థాయి**'ని పెంచుకోవడానికి దేవుడు తనకిచ్చిన తెలివితేటలను ఉపయోగించి మనుష్యుల ముందు '**ఘనత**' కోరుకుంటాడు. తనను సృజించిన దేవుని తెలుసుకోవడానికి దేవుడు మనిషికిచ్చిన తెలివితేటలను మనిషి దుర్వినియోగం చేస్తూ, తను ఈ లోకంలో జీవించే పరిమితకాల జీవితం మొత్తాన్ని ఈ లోకానుసారంగా మలచుకోవడమనేది సాతాను మనిషి మీద విసరే వలలో చిక్కుకోవడమే. సాతాను సృష్టించిన ఈ లోకభోగాలు కోరుకోవడమే మనిషి దేవునికి దూరమవడానికి ముఖ్యకారణం. యేసు క్రీస్తు ప్రస్తావించిన లాజరు-ధనవంతుడు ఉపమానములో (లూకా సువార్త 16:19-31), ధనవంతుడు చేసిన పాపము ఏమి లేదు, అతను నరహత్య చేయలేదు, అబద్ధముగాని, దొంగతనముగాని, వ్యభిచారముగాని చేసినట్లు ప్రస్థావించబడలేదు. అయినా సరే అతను పరలోకరాజ్యమునకు వెళ్ళలేదు. ఆ ధనవంతుడైన వ్యక్తి చేసిన తప్పు ఒక్కటే తన ధనము ద్వారా ప్రతిరోజు సుఖముగా ఉండాలనుకోవడం, తన పొరుగువాడైన లాజరును ప్రేమించక పోవడమే తనను నరకమునకు పాత్రునిగా చేసినది. తను ప్రేమించిన తన ధనమే అతన్ని నరకములోనికి నెట్టివేసింది. దేవుడు తనకిచ్చిన ఆరోగ్యము, తెలివితేటల ద్వారా సంపాదించిన ధనమును వెచ్చించి, తనను శోధించడానికి దేవుడు తన వాకిటనే వుంచిన లాజరు యొక్క స్థితిని మెరుగుపరచాలన్న ఆలోచన కూడా ఆ ధనవంతుని రాకపోదవమే, తోటి మనిషిని ప్రేమించలేని స్వభావమే అతన్ని నరకాగ్ని జ్వాలలలో చిక్కుకొనేలా చేసింది.

## STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS OF PARISHUDDATHA MONTHLY

| | | | |
|---|---|---|---|
| 1. | Place of Publication | : | ONGOLE |
| 2. | Periodicity of its Publication | : | Monthly |
| 3. | Printer's Name | : | D. Siva Prasad |
| | (Whether Citizen of India) | : | Indian |
| | Country of Origion/Address | : | Trunk Road,<br>Ongole - 523 001 |
| 4. | Publisher's Name | : | K. Joseph |
| | (Whether Citizen of India) | : | Indian |
| | Country of Origion/Address | : | Krupadanam Street,<br>Cloughpet,<br>Ongole - 523 001 |
| 5. | Editor's Name | : | K. Joseph |
| | (Whether Citizen of India) | : | Indian |
| | Country of Origion/Address | : | Krupadanam Street,<br>Cloughpet,<br>Ongole - 523 001 |

I, K. Joseph hereby declares that the particulars given above are true to the best of my knowledge and belief.

Date : 02-04-2017

(Sd.) ***K. Joseph***
Signature of the Publisher

## 2017 చందా వివరాలు

**సంవత్సర చందా రూ. 200/- లు పోషక చందా చందా రూ. 1500/- లు**

**జీవిత చందా రూ. 5000/- లు**


**ప్రేరేపణ చందా రూ. 200 లు పైన ఎంతైనా పంపవచ్చును**

పేపరు, ప్రింటింగ్ చార్జీలు, పోస్టల్ సర్వీస్ చార్జీలు పెరిగినందు వలన పత్రిక చందాను కూడా పెంచడమైనది. పాఠకులు సహృదయముతో అర్థము చేసుకొని సహకరించవలసినదిగా ప్రభువు నామమున కోరుచున్నాము.

**-ఎడిటర్**

## ఈ నెల ప్రశ్న - ఏప్రిల్-2017

**ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశములో ఎంత కాలము నివసించిరి?** (నిర్గమకాండము)
(రెఫరెన్సు తప్పని సరిగా ఉండాలి)




మీ జవాబు ఈ నెల 20వ తేదీ లోపు మీ పేరు, పత్రిక సీరియల్ నంబరుతో 9440217726 నంబరుకి **SMS** ద్వారా పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో 'లక్కిడిప్' ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ. 125/-లు విలువ చేసే **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అనే 1000 పాటలు ఉన్న పుస్తకము బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు మాత్రమే ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 20వ తేది లోపు చందా చెల్లించే వారు కూడా పాల్గొనవచ్చును.

### మార్చి నెల ప్రశ్నకు జవాబు పంపించిన వారు

1) కె. ఉజ్జీవరాజు, వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లా 2) కె. లక్ష్మిప్రియ, ఒంగోలు 3) బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా 4) శ్రీమతి వి.శారాభాయి, భీమవరం, 5) కె. సుభద్ర, విజయవాడ, కృష్ణాజిల్లా 6) వి. యోహాను, వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లా 7) ప్రత్తి అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా 8) యం. విక్టోరియారాణి, గోళ్ళవిడిపి, యర్రగొండపాలెం, ప్రకాశంజిల్లా 9) టి. చిన్నా, గొల్లపాలెం, మల్కీపురం (మం), తూ.గో.జిల్లా 10) ఎన్. ప్రేమలత, కడప 11) లూథియ, ముంబై 12) ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు 13) వై.కె. సత్యసారధి, హైదరాబాద్ 14) కె. రేచల్, నర్సీపట్నం, విశాఖపట్నం జిల్లా 15) శ్రీమతి జయమ్మలాబాను, గుంతకల్లు

లక్కిడిప్ ద్వారా **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అను పాటల పుస్తకమును బహుమతిగా పొందిన వారు :
**యం. విక్టోరియారాణి, గోళ్ళవిడిపి, యర్రగొండపాలెం, ప్రకాశంజిల్లా**

### బైబిల్ క్విజ్ - 27 ప్రశ్నలకు జవాబులు వ్రాసిన వారు :

1) **కె.సుభద్ర,** కస్తూరిభాపేట, విజయవాడ, కృష్ణా జిల్లా
2) **యం.విక్టోరియారాణి,** గోళ్ళవిడిపి, యర్రగొండపాలెం
3) **పి. అనిత,** ఇచ్ఛాపురం, శ్రీకాకుళంజిల్లా
4) **పి. చిన్నారావు,** విజయవాడ, కృష్ణా జిల్లా
5) **యం. సలోమి,** రంగన్నపల్లి, వెలిగండ్ల (మం), ప్రకాశంజిల్లా
6) **టి. సుమలత,** రంగన్నపల్లి, వెలిగండ్ల (మం), ప్రకాశంజిల్లా
7) **టి. రూతమ్మ,** రంగన్నపల్లి, వెలిగండ్ల (మం), ప్రకాశంజిల్లా
8) **బి.ఎస్తేర్‌రాణి,** గోగులమూడి, పెదనందిపాడు(మం), గుంటూరుజిల్లా
9) **బి. వరమ్మ,** నెహ్రూనగర్, విజయవాడ, కృష్ణాజిల్లా
10) **కె. ఝాన్సి,** సత్యవోలు, రాచర్ల (మం), ప్రకాశం జిల్లా
11) **ఆర్. ఇన్నయ్య,** గుంతకల్, అనంతపురంజిల్లా
12) **ఎన్. ప్రేమలత,** తిలక్‌నగర్, కడప, వైయస్సార్ కడపజిల్లా
13) **ఆర్. జయమ్మలాబాను,** గుంతకల్, అనంతపురంజిల్లా
14) **జి. రాజు,** సంతోషపురం, కలిదిండి (మం), కృష్ణాజిల్లా
15) **కె. రేచల్,** నర్సీపట్నం, విశాఖపట్నంజిల్లా
16) **శ్రీమతి వై.కె.సత్యసారధి,** అమీర్‌పేట్, హైదరాబాద్
17) **జి. రోజమ్మ,** పేరాల, వేటపాలెం(మం), ప్రకాశంజిల్లా
18) **టి. చిన్నా,** గొల్లపాలెం, మల్కీపురం (మం), తూ.గో.జిల్లా
19) **ఎస్. రమ్య,** ధవళేశ్వరం, రాజమండ్రి, తూ.గో.జిల్లా
20) **కె. ప్రేమారూత్,** నగరంపాలెం, గుంటూరు
21) **శ్రీమతి వి.శారాభాయి,** భీమవరం, ప.గో.జిల్లా
22) **శ్రీమతి ఆర్. ఫీబెశామ్యూల్,** మైనంపాడు, ప్రకాశంజిల్లా
23) **ఆర్.లూథియ,** గోగులమూడి, పెదనందిపాడు(మం),గుంటూరుజిల్లా
24) **డి. ఇవాంజిలిన్,** మర్రిపూడి, ప్రకాశంజిల్లా

లక్కిడిప్ ద్వారా **"గోత్రకర్త"** అను పుస్తకమును బహుమతిగా పొందిన వారు :
**డి. ఇవాంజిలిన్, మర్రిపూడి, ప్రకాశంజిల్లా**

## బైబిల్ క్విజ్ - 27జవాబులు

**1.** హతాకు (ఎస్తేరు.4:5) **2.** జెరెషు (5:10) **3.** బిగ్తాను, తెరెషు (6:2) **4.** హర్బోనా (7:9) **5.** సీవాను నెల 23వ దినమందు (8:9) **6.** 500 మందిని (9:6) **7.** రాజ్యసమాచార గ్రంథమందు (10:2) **8.** కల్దీయులు (యోబు 1:17) **9.** ఏడు దినములు (2:18) **10.** యోబు (3:1,20) **11.** ఎలీఫజు (4:1,18) **12.** ఆరు (5:19) **13.** యోబు (6:1,8) **14.** కూలివాని దినముల వంటివి (7:1) **15.** బిల్దదు (8:1,13) **16.** దుష్టుల (9:24) **17.** సమాధికి (10:19) **18.** జోఫరు (11:1,7) **19.** జ్ఞానము (12:12) **20.** భక్తిహీనుడు (13:16)



# అక్షరయజ్ఞం

## బైబిల్ క్విజ్ - 28

యోబు 14 నుండి 33 వరకు



శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

1. అతిక్రమము దేనిలో ముద్రింపబడియున్నది? (యోబు 14వ అధ్యాయం)
2. తన జీవితకాలమంతయు బాధనొందునది ఎవరు? (15 అ)
3. 'నా స్నేహితులు నన్ను ఎగతాళి చేయున్నారు' అని అన్నది ఎవరు? (16 అ.)
4. నిర్దోషులు ఎవరి స్థితిని చూచి కలవరపడుదురు? (17 అ.)
5. 'భూలోకములో నుండి వారిని తరుముదురు'? అని పలికినది ఎవరు (18 అ.)
6. 'నా ఊపిరి నా భార్యకు అసహ్యము' అని అన్నది ఎవరు? (19 అ.)
7. దేవుని కోప దినమున వారి ఆస్తి ఏమవుతుంది? (20 అ.)
8. ఒక్క క్షణములోనే పాతాళమునకు దిగిపోవు వారు తమ దినములను ఎలా గడుపుదురు? (21 అ.)
9. ఆయనతో సహవాసము చేసిన యెడల ఏమి కలుగు తుంది? (22 అ.)
10. 'నేను నడచు మార్గము ఆయనకు తెలియును'? అని పలికినది ఎవరు(23 అ.)
11. పాపము చేసిన వారిని పట్టుకొనునది ఏది? (24 అ.)
12. 'నరుడు దేవుని దృష్టికి ఎట్లు నీతిమంతుడు కాగలడు' అని పలికినది ఎవరు? (25 అ.)
13. ఆయన ఊపిరి విడువగా ఆకాశ విశాలములకు ఏమి వచ్చును? (26 అ.)
14. ఏ సమయములో తుపాను వారిని ఎత్తికొని పోవును? (27 అ.)
15. జ్ఞాన సంపాద్యము వేటికన్న కోరదగినది? (28 అ.)
16. దేనివలె నేను దీర్ఘాయువు గలవాడనగుదును అని యోబు అన్నాడు? (29 అ.)
17. దేని నిమిత్తము కనిపెట్టగా చీకటి కలిగెను? (30 అ.)
18. యవలకు ప్రతిగా ఏమి మొలుచును అని యోబు పలికెను (31 అ.)
19. ఎలీహు తండ్రి పేరు ఏమిటి? (32 అ.)
20. నరుల శక్తికి మించినవాడు ఎవరు? (33 అ.)

**-: గమనిక :-**

మీ జవాబులను **SMS/Whatsapp/E-mail** ద్వారా కూడా పంప వచ్చును. **SMS/Whatsapp** ద్వారా పంపేవారు మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరుతో **"బైబిల్‌క్విజ్ - 28"** అని టైపు చేసి, ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫెరెన్సుతో జవాబులన్నీ ఒకే మేసేజ్‌లో 9440217726 నంబరుకు పంపాలి. **E - mail** ద్వారా పంపేవారు సబ్జెక్ట్ దగ్గర మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, బైబిల్ క్విజ్-28 అని టైపు చేసి ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫెరెన్సుతో 20 ప్రశ్నలకు జవాబులన్నీ ఒకే మెయిల్‌లో holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్టుకార్డు లేదా ఎన్వలప్ కవరు ద్వారా జవాబులు (తెల్లపేపరు మీద, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, మీ ఫోన్ నంబరు వ్రాసి) పంపదలచిన వారు ఈ నెల 20వ తేదిలోపు **పరిశుద్ధత-బైబిల్ క్విజ్, పోస్ట్‌బాక్స్ నెం.28, ఒంగోలు-523001** అడ్రసుకు పంపగలరు.

**అన్ని ప్రశ్నలకు సరైన జవాబులు వ్రాసిన వారిలో ఒకరికి**
**"నా కుమారి"** (రూతు కథ)
**అను పుస్తకము (వెల రూ. 60/-) లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి ఉచితంగా పంపబడును**

**సీరియల్ నంబరు**
మరియు మీ
**ఫోన్ (మొబైల్) నంబరు**
తప్పని సరిగా వ్రాయాలి. లేనిచో జవాబులు అంగీకరించబడవు.

## చందాదారుల వివరాలు

| | |
|---|---|
| శ్రీమతి పి. అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా | రూ. 1,200 |
| శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ | రూ. 1,000 |
| కుమారి జయదేవి, గుంటూరు | రూ. 1,000 |
| శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్ | రూ. 500 |
| శ్రీ పరుసు వెంకటరావు, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ పి. యేసుబాబు లోకేష్, ఎర్రంపల్లి, ప.గో.జిల్లా | రూ. 500 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 500 |
| కుమారి లీనా, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీమతి మార్తామనోరమ, హైదరాబాద్ | రూ. 500 |
| శ్రీమతి అరుణమ్మ, ఒంగోలు | రూ. 500 |
| శ్రీ వి. యోహాను, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 500 |
| శ్రీమతి కె.లూథియ, గోగులమూడి, గుంటూరుజిల్లా | రూ. 500 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం (ఆగష్టు) | రూ. 300 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం (అక్టోబర్) | రూ. 300 |
| శ్రీమతి సువర్ణరత్నకుమారి, విజయవాడ | రూ. 300 |
| పాస్టర్ పి. సత్యానందం, మౌలాలి, హైదరాబాద్ | రూ. 300 |
| పాస్టర్ జి. నల్లయ్య, కందుకూరు, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ కె. సురేష్, ఉప్పరపల్లె, కడప జిల్లా | రూ. 300 |
| శ్రీ టి. నాగరాజు, చీమకుర్తి, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ కె. ఉజ్జీవరాజు, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 250 |
| శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు | రూ. 200 |
| పాస్టర్ కె. జాన్‌మార్క్, క్రొత్తపట్నం | రూ. 200 |
| శ్రీ టి. చిన్నా, మల్కీపురం, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి బి. ప్రేమలత, కడప | రూ. 200 |
| శ్రీమతి కె. వాణికుమారి, చీరాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ డి. సుమన్, రుద్రాంగి, కరీంనగర్‌జిల్లా | రూ. 200 |
| పాస్టర్ పి. కొర్నేలి, మామిళ్ళపల్లి, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి జి. లీలారాణి, ఒంగోలు, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ బి. నాగభూషణం, వెంకటగిరి, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, పెదదోర్నాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| కుమారి కె. లక్ష్మిప్రియ, ఒంగోలు | రూ. 200 |
| శ్రీ కె. దుర్గాప్రసాద్, రాజమండ్రి | రూ. 200 |
| కుమారి యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం | రూ. 200 |
| శ్రీ పి. గిద్యోను, నేరేడ్‌మెట్, హైదరాబాద్ | రూ. 200 |
| శ్రీ కె. సందీప్‌తేజ, సూళ్ళూరుపేట, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ వై. జోసఫ్, భీమవరం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి.నిర్మలశాంసన్, వెలిగండ్ల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి కె. ప్రేమారూత్, గుంటూరు | రూ. 200 |
| శ్రీ కె. జెకర్యా, నర్సీపట్నం, విశాఖపట్నజిల్లా | రూ. 200 |
| శ్రీ కొట్టె కమల్, శ్రీరాంపురం, ఆదిలాబాద్ | రూ. 150 |
| పాస్టర్ జె. జయరాములు, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ ప్రకాశం, నారాయణపురం, వరంగల్‌జిల్లా | రూ. 150 |
| శ్రీ కె.జె. జ్యోతిరాజ్, మార్కాపురం | రూ. 150 |
| శ్రీ పి. ఆనంద్‌సాగర్, కాకినాడ | రూ. 150 |

## పాఠకుల పేజీ

'పరిశుద్ధత' పత్రికలో **'పాఠకుల పేజీ'** అనే శీర్షిక ప్రారంభించుచున్నాము. ఈ పేజీ పూర్తిగా పాఠకులకు కేటాయించబడినది. ఈ పేజీలో మీ కుటుంబ సభ్యుల యొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు వేడుకలకు సంబం ధించి వారికి పత్రికా ముఖంగా శుభాకాంక్షలు తెలియజేయ వచ్చును. మీ కుటుంబంలోని యువతీ యువకుల వివాహ సంబంధ సమాచారం అలాగే సువార్త సభల సమాచారం, పదవీ విరమణ సమాచారం, జ్ఞాపకార్ధ కూడికల సమాచారం కూడా పంపవచ్చు. పత్రిక గురించి మీరు వ్రాసే ఉత్తరాలు కూడా ఈ శీర్షికలో ప్రచురించబడతాయి. అయితే ఈ అవకాశం ఉపయోగించదలచుకునే వారు చందాదారులై ఉండాలి. పత్రికకు కట్టిన చందా మొత్తాన్నిబట్టి వారికి స్థలం కేటాయించబడుతుంది. సంవత్సర చందాదారులకి పేజీలో 1/4, రూ. 500 కట్టిన వారికి 1/2 పేజీ, రూ. 1000 కట్టిన వారికి ఫుల్ పేజీ కేటాయించబడును. రూ. 2000 కట్టిన వారికి టైటిల్ (కలర్) లోపలి పేజీలో 1/2 పేజీ. రూ.5000 కట్టిన వారికి టైటిల్ లోపలి ఫుల్ పేజీ కేటాయించబడును. అయితే ఈ అవకాశం సంవ త్సరంలో ఒక్కసారి మాత్రమే ఉచితంగా ఇవ్వబడుతుంది. ప్రతి నెలా 5వ తేదీ తర్వాత తేదీలలోని సంధర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే మీ ఫోటోని **Whatsapp** ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్ట్‌లో పంపకూడదు.

| | |
|---|---|
| పాస్టర్ వి.ఎ.యన్.ప్రసాద్, జడ్చర్ల | రూ. 150 |
| పాస్టర్ టి. విజయపాల్, నరసరావుపేట | రూ. 150 |
| శ్రీమతి బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా | రూ. 150 |
| పాస్టర్ టి. ఆదాము, శంకవరప్పాడు, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీమతి బి. కళ్యాణి, బెంగుళూరు | రూ. 150 |
| పాస్టర్ ఎ మత్తయ్య, వినుకొండ, గుంటూరు జిల్లా | రూ. 150 |
| శ్రీ పి. చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా | రూ. 150 |
| శ్రీమతి పి. విజయలక్ష్మి, ఎర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా | రూ. 150 |
| పాస్టర్ బి. నెహెమ్యా, చిన్నగంజాం, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీ టి. సునీల్‌కుమార్, కోవెరపాలెం, నెల్లూరుజిల్లా | రూ. 150 |
| శ్రీమతి వై. కెజియాసత్యసారధి, హైదరాబాద్ | రూ. 150 |
| వి. మేరినిర్మల, మెట్రోపాలిటన్ మిషన్, విజయవాడ | రూ. 150 |
| శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా | రూ. 100 |
| పాస్టర్ బి. జకర్యా, రావిపాడు, ప్రకాశం జిల్లా | రూ. 100 |

నెట్ బ్యాంకింగ్ ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసిన వారు తప్పని సరిగా మాకు ఫోన్ చేసి తెలియజేయాలి. లేనిచో వారి పేరు చందాదారుల లిస్టులో ఉండదు. చందాకట్టిన వారిలో ఎవరి పేరైనా లేనిచో దయచేసి 9440217726 నంబరుకి ఫోన్ చేయమని కోరుచున్నాము